తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

30 అక్టోబర్ 2024

సంపుటి : 02

సంచిక : 134

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


6



## 6 నుంచి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే

- జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం దిశానిర్దేశం
- ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష

హైదరాబాద్,

భారత రాజ్యాంగం మన సమాజంలో సమానత్వాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలో నవంబర్ 6 వ తేదీ నుండి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో అన్నింటినీ చేర్చాలని

-మిగతా 2లో



# మద్యంతో కేటీఆర్ దీపావళి వేడుకలు



- దావత్ అయితే క్యాసినో కాయిన్స్ ఎలా వచ్చాయి
- తప్పు చేయకుంటే రాజ్ పాకాల ఎందుకు తప్పించుకున్నారు
- మూసీ సునరుజ్జీవ ప్రాజెక్ట్ కోసం వెనకడుగు వేసే ప్రసక్తి లేదు
- సమయం వచ్చినప్పుడు మూసీ ప్రాంతంలో పాదయాత్రచేస్తా
- నవంబర్ 1న మూసీ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేస్తాం
- మల్లన్న సాగర్ నుంచి హిమాయత్ సాగర్‌కు నీటి తరలింపు
- హైడ్రావల్ల రియల్‌ఎస్టేట్ పడిపోయిందన్న వాదన తప్పు
- 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది
- అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను
- ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం
- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ
- విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదు
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

**దీపావళి ముందు జన్వాడలో సారాబుడ్లు**

తరంగాలు హైదరాబాద్,

దీపావళి అంటే ఎవరైనా చిచ్చుబుడ్లు కాలుస్తారు. కానీ, జన్వాడ ఫామ్‌హౌస్‌లో మాత్రం సారాబుడ్లు బయటికొచ్చాయి. అనధికార విదేశీ మద్యంతో కేటీఆర్ దీపావళి జరుపుకొంటున్నారా? జన్వాడ ఫామ్‌హౌస్‌పై భారాస కట్టుకథలు హాస్యాస్పదం. ప్రభుత్వం చేసే మంచి పనులకు మీడియా సహకరించాలి..అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల విందుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

-మిగతా 2లో



## 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్

- పథాకాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ
- ఢిల్లీ, బెంగాల్లో అమలు చేయకపోవడంపై విచారం

న్యూఢిల్లీ,

దేశవ్యాప్తంగా 70 ఏళ్లు పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం అందుబాటులోకి వచ్చింది. 'ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన' కింద తీసుకొచ్చిన ఈ సదుపాయాన్ని ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు. ధన్వంతరి జయంతి, తొమ్మిదో ఆయుర్వేద డే సందర్భంగా ఈ

-మిగతా 2లో



## ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

- ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం
- దేవుళ్లపై ఒట్టేసి..మాట తప్పితే రాష్ట్రానికి అరిష్టం
- అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- వనపర్తి సభలో మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

తరంగాలు వనపర్తి,

నాపై ఎన్ని కేసులు పెట్టినా.. ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా ముఖ్యమంత్రిని ఎగవేతల రేవంత్‌రెడ్డి అని పిలుస్తానని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. కొత్త పథకాలు రాలేదని.. పథకాలు బంద్ పెడుతున్నడని విమర్శించారు. బతుకమ్మ చీరెలు లేవు.. కేసీఆర్ కిట్లు లేవు.. చెరువుల్లో చేప పిల్లలు లేవు.. బీఆర్ఎస్ ప్రశ్నిస్తుంది కనుక ఆ మాత్రం అయినా చేస్తున్నారన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో అనేక హామీలు ఇచ్చారని.. ఒక్కటైనా అమలు అవుతుందా? అని ప్రశ్నించారు. అయితే, దేవుడి మీద ఒట్లు అడిగితే తిట్లు అంటూ విమర్శలు గుప్పించారు. తిట్లతో పాటు కేసులు కూడా పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

-మిగతా 2లో



## దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లు

- డిసెంబర్‌లో మిగిలిన వారికీ రుణమాఫీ
- పత్తి తూకంలో మోసం చేస్తే తోక కట్ చేస్తాం
- మంత్రిపొంగులేటి, సుధాకర్ రెడ్డి వెల్లడి

ఖమ్మం,

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మిగిలిన రైతులకు కూడా ఇది వర్తిస్తుందని అన్నారు. ఎవరైనా తమకు రుణమాఫీ జరగకుంటే అధికారులతో సంప్రదించాలని అన్నారు. ఖమ్మం

-మిగతా 2లో

# బూతుపురాణంలో కేసీఆర్ కుటుంబ దిట్ట




- తండ్రి బాటలోనే నడుస్తున్న కేటీఆర్
- దీపావళికి పూజలు చేయాలి...దావత్‌లు చేస్తారా
- మూసీ పునరుద్ధరణకు వ్యతిరేకం కాదు
- మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్

తరంగాలు విశాఖపట్నం,

కేసీఆర్ కుటుంబంలో అంతా బూతులే మాట్లాడుతారని, కెసిఆర్ బాటలో ఇప్పుడు కెటిఆర్ నడుస్తున్నాడని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. వారిది బూతుపురాణం కుటుంబమని.. ఉదయం లేస్తే చాలు ఆ పార్టీ నేతలు అందరూ బూతులే మాట్లాడుతారని బండి సంజయ్ అన్నారు. వాళ్లు చేస్తే సంసారం మిగిలిన వాళ్ళు చేస్తే వ్యభిచారం అన్నట్టు మాట్లాడతారని మండిపడ్డారు. కేసీఆర్ తిట్టినట్లు బూతులు ఎవరు తిట్టలేదని.. తండ్రి లాగే కొడుకు కేటీఆర్ ప్రవర్తిస్తున్నారని అన్నారు.

-మిగతా 2లో

## దీపావళి వేడుకలు అయోధ్య సిద్ధం



- సరయూ నదీ తీరంలో 'దీపోత్సవ్'
- లక్షలాది దీపాలు వెలిగించాలని నిర్ణయం

తరంగాలు అయోధ్య,

దీపావళి వేడుకలకు పవిత్ర పుణ్యక్షేత్రం అయోధ్య నగరం ముస్తాబవుతోంది. ఒకేసారి లక్షలాది దీపాలు వెలిగించి ప్రపంచ రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ఏటా దీపావళి పర్వదినానికి ముందు రోజు అయోధ్యలోని సరయూ నదీ తీరంలో 'దీపోత్సవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగానే గతేడాది

-మిగతా 2లో

## యువత తలచుకుంటే అద్భుతాలే

- రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కిషన్ రెడ్డి

తరంగాలు హైదరాబాద్,

యువతతో ఎన్నో అద్భుతాలు చేయవచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. వికసిత్ భారత్ దిశగా ముందుకెళ్తున్నామని, మరో 25 ఏళ్ల పాటు మనకు అమృత కాలమని తెలియజేశారు. వివిధ దేశాలలో యువత జనాభా తగ్గుతోందని, మన వద్ద పుష్కలంగా ఉన్నారని కేంద్ర మంత్రి తెలిపారు. హైదరాబాద్ నగరంలోని భారతీయ విద్యాభవన్ పాఠశాలలో రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో ఎంపికైన 155 మందికి నియామక పత్రాలు అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

-మిగతా 2లో



# మద్యంతో కేటీఆర్ దీపావళి వేడుకలు

(మొదటి తరువాయి)

హాట్ కామెంట్స్ చేశారు. మంగళవారం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. మాకు దీపావళి అంటే చిచ్చు బుడ్లు.. వాళ్లకు మాత్రం సారా బుడ్లు' అని విమర్శించారు. దీపావళి దావత్ అలా చేస్తారని తమకు తెలియదని ఎద్దేవా చేశారు. ఏమీ చేయకపోతే రాజ్ పాకాల ఎందుకు పారిపోయారని ప్రశ్నించారు. ముందస్తు బెయిల్ ఎందుకు అడిగారని నిలదీశారు. ఇంటి దావత్‌లో క్యాసినో కాయిన్స్, విదేశీమద్యం ఎందుకని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మూసీ పరివాహకంలో సమయం వచ్చినప్పుడు పాయాత్ర చేస్తా. అవసరమైతే వాడపల్లి నుంచి వికారాబాద్ వరకు పాదయాత్ర చేస్తా. భారాస అక్రమ సొమ్ముతో సామాజిక మాధ్యమాల్లో విష ప్రచారం చేస్తోంది. ఎంతో ఆలోచించి హైడ్రాను రంగంలోకి దించాం. హైడ్రాపై దేశమంతా తెలిసేలా భారాస ప్రచారం చేసింది. హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ పడిపోయిందనడం సరికాదు.. దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత వచ్చింది. సినిమాల్లో రాజమౌళి, వర్మ.. ఇద్దరిది వేర్వేరు స్టయిల్. రాజకీయాల్లో నా స్టైల్ నాది.. కేటీఆర్ స్టైల్ కేటీఆర్‌ది. రాజకీయంగా కేసీఆర్ పనైపోయింది. రూ.7.50 లక్షల కోట్ల అప్పులు కేసీఆర్ మిగిల్చి వెళ్లారు. రుణమాఫీలో సాంకేతిక లోపాలు ఉన్నవి మాత్రమే ఆగాయి. 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ.టీజీపీఎస్సీ నియామకాల్లో 90శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలకే. నాది చిన్నవయస్సు.. రాజకీయంగా ఇంకా భవిష్యత్తు ఉంది. అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను. అందరి విషయం లోనూ ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదని తేల్చిచెప్పారు. దర్యాప్తు సంస్థల నివేదికల ఆధారంగానే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. రాజకీయంగా నష్టం జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రజలకు చేయాలనుకున్న మేలు చేసి తీరతామని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూసీపై ముందడుగే.. వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. నిర్ణయం తీసుకునే ముందే వెయ్యిసార్లు ఆలోచిస్తామని అన్నారు. నిర్ణయం తీసుకున్నాక వెనక్కి తగ్గేదే లేదని తేల్చిచెప్పారు. నవంబర్ 1వ తేదీన మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు పనులు మొదలు పెడుతున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తొలుత బాపూఘాట్ నుంచి పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. నవంబరులో ప్రాజెక్టు పనులకు టెండర్లు పిలుస్తామని చెప్పారు. ప్రాజెక్టు పనులపై ప్రతిపక్షాలతో చర్చలకు సిద్ధమన్నారు. త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్టు సీఎం తెలిపారు. భారాస నేతలు మూసీ పునరుజ్జీవంపై అభ్యంతరాలను తెలియజేయాలి. నన్ను కలవడానికి ఇబ్బంది అయితే మంత్రులు, అధికారులను కలిసి చెప్పొచ్చు. బాపూఘాట్ నుంచి వెనక్కి 21 కి.మీ అభివృద్ధి చేస్తాం. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీరు తరలిస్తాం. మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటి తరలింపునకు నవంబరులో టెండర్లు పిలుస్తాం. మూసీ అభివృద్ధి అధ్యయనానికి నగర ప్రజాప్రతినిధులను పంపుతాం. నగర ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లను సియోల్‌కు పంపుతాం. మూసీ పునరుజ్జీవంపై కావాలనే చర్చకు తెరలేపాను. ఈ చర్చ కారణంగా ప్రజలకు అవగాహన కలిగింది. మూసీని బాగు చేసేవాడొకడు వచ్చాడని ప్రజలకు తెలిసింది. ఈ ప్రాజెక్టు ద్వారా పర్యాటకం అభివృద్ధి చెందుతుందని సిఎం రేవంత్ వివరించారు. మూసీ కోసం భూములిచ్చేవారికి వందశాతం సంతృప్తి చెందేలా ప్యాకేజీ ఇస్తాం. ప్రజలను కష్టపెట్టి భూములు తీసుకోబోం. .బాపూఘాట్ దగ్గర బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మిస్తామని తెలిపారు. బాపూఘాట్ దగ్గర అభివృద్ధి కోసం ఆర్మీ స్థలం అడిగామని చెప్పారు.15 రోజుల్లో ఎస్టీపీలకు టెండర్లు వేస్తామని తెలిపారు. మూసీ వెంట అంతర్జాతీయ వర్సిటీ, గాంధీ ఐడియాలజీ సెంటర్..రీక్రియేషన్ సెంటర్, నేచర్ క్యూర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలను తెచ్చి గండిపేటలో పోస్తామని తెలిపారు. దీనికి సంబంధించి ట్రంక్ లైన్ కోసం నవంబర్ మొదటి వారంలో టెండర్లు పిలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టును ఎన్జీవోలు వ్యతిరేకిస్తే అర్థం ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ఎందుకు వ్యతిరేకిస్తుందో అర్థం కావట్లేదు. కేటీఆర్ ప్రపంచస్థాయి మేధావిని అనుకుంటారు. మూసీని బాగు చేసే అంశంలో కేటీఆర్ తన ఆలోచనలు చెప్పొచ్చు. అంతర్జాతీయ అవగాహన ఉన్న ఆయనకు మూసీని ఎలా బాగు చేయాలో తెలియదా? ఈ ప్రాజెక్టుపై కేటీఆర్ నుంచి సలహాలు ఆహ్వానిస్తున్నా. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల తమ ప్రతిపాదనలు తెలపాలి. నేను ఫుట్‌బాల్ ప్లేయర్‌ని.. గేమ్ ప్లాన్‌పై నాకు స్పష్టత ఉంది. 55 కి.మీ మూసీ పునరుజ్జీవం పూర్తయితే అద్భుతనగరం ఆవిష్కృతమవుతుందని వివరించారు. ముఖ్యమంత్రి అవ్వాలనుకున్న నా కల నెరవేరింది. ముఖ్యమంత్రి పదవి కంటే పెద్ద కలలు నాకు వేరే ఏమీ లేవు...అందువల్ల వచ్చిన అవకాశంతో మంచి చేయాలన్న సంకల్పంతో ఉందుకు సాగుతున్నామని అన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినా.. నేను రుణమాఫీ చేశా. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నాం. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.. ఫీజు రీయింబర్స్ మెంట్ చేశాం అని అన్నారు.

# 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్

(మొదటి తరువాయి)

పథకానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, గర్భిణులు, చిన్నారుల వ్యాక్సినేషన్ కోసం ఉద్దేశించిన యూ-విన్ పోర్టల్ ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఆరు కోట్లమంది సీనియర్ సిటిజన్లకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని అంచనా. ఆయుష్మాన్ కార్డు ఉన్న వృద్ధులు కుటుంబ ప్రాతిపదికన ఏటా రూ.5 లక్షల వరకు వైద్య సదుపాయం పొందుతారు. దీనికింద దరఖాస్తు చేసుకున్న వృద్ధులకు కొత్త కార్డులు అందిస్తారు. ఇప్పటికే ఆయుష్మాన్‌భారత్ పరిధిలో ఉన్న వృద్ధులకు ఇప్పుడు రూ.5 లక్షల అదనపు కవరేజీ లభిస్తుంది. కుటుంబంలో 70 ఏళ్లపైబడిన వారు ఇద్దరు ఉంటే వారికి సగం, సగం ప్రయోజనం వర్తిస్తుంది. ప్రైవేటు వైద్యఆరోగ్య బీమా, కార్మిక రాజ్య బీమా కింద ప్రయోజనం పొందుతున్నవారూ ఈ రూ.5 లక్షల ప్రయోజనం పొందొచ్చు. పథకంలో లబ్ది పొందేందుకు పీఎంజేఏవై పోర్టల్ లేదా ఆయుష్మాన్ యాప్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆయుష్మాన్ కార్డు సిద్ధమైన తర్వాత అధికారిక ఆమోదం లభించిన వెంటనే బీమా కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆధార్‌లో నమోదైన వయసు ఆధారంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..రాజకీయ ప్రయోజనాలను ఆశించే ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ ను ఢిల్లీ , పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని అన్నారు. ఢిల్లీ, పశ్చిమబెంగాల్‌లో 70 ఏళ్లు దాటిన వారికి సేవలందించ లేకపోతున్నందుకు వారికి తాను క్షమాపణలు చెప్పుకుంటున్నానని అన్నారు. ఆయుష్మాన్ యోజనలో ఆ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు చేరలేదనీ, రాజకీయ వృత్తికి సంబంధించిన అడ్డుగోడల కారణంగా వారికి తాను సేవ చేయలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.

# 6 నుంచి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే

(మొదటి తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మంగళవారం సచివాలయం కేంద్రంగా జరిగిన అన్ని జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా నుండి పాల్గొన్నారు. ఈ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ జిల్లాల కేంద్రాల నుండి రాష్ట్ర మంత్రులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీ దామోదర్ రాజనర్సింహా, శ్రీ పొన్నం ప్రభాకర్, శ్రీమతి డి.అనసూయ (సీతక్క), శ్రీ జూపల్లి కృష్ణారావు, శ్రీ తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఉప ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ , సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఎస్. హరీష్ తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగం మన సమాజంలో సమానత్వాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టుకుందని, ఆ లక్ష్యం మేరకు రాష్ట్రంలో వివిధ జాతుల సామాజిక, ఆర్థిక, ఆదాయ విద్యా, రాజకీయ స్థితిగతులను తెలుసు కోవాల్సిన అవసరం ఉందని, అప్పుడే మనం మన సమాజంలో సమానత్వం కోసం విధానాలను రూపొందించగలమని ఆయన అన్నారు. రాష్ట్రంలో సామాజిక సర్వే ఈ ఉదాత్తమైన లక్ష్యాన్ని సాకారం చేసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లుగా మీ అందరికీ ప్రాధాన్యత ఉన్నదని, తమతమ జిల్లాలో లక్షలాది మంది ప్రజానీకానికి న్యాయం చేసేందుకు మీ సేవలు ఒక ప్రాతిపదికగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్లు సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్లు ఎన్యుమరేటర్లుగా ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగతంగా పర్యవేక్షించించడం, ప్రతి ఎన్యుమరేటర్‌కు ఎన్యుమరేషన్ బ్లాక్ మ్యాప్, గృహ సర్వే షెడ్యూల్, ఎన్యూమరేటర్స్ మాన్యువల్ అందే విధంగా చూసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఎన్యుమరేటర్లకు సమర్థవంతంగా శిక్షణ ఇవ్వాలని, వారికి కేటాయించిన సర్వే షెడ్యూల్‌లో చేర్చబడిన 50 ప్రశ్నలపై పూర్తి అవగాహన ఉండే విధంగా జిల్లా కలెక్టర్లు వారికి శిక్షణ ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఎన్యూమరేటర్లు ముందుగా ఇంటి జాబితాను పూర్తి చేసి, పాఠశాల వేళల తర్వాత ప్రతిరోజూ 5-7 ఇళ్లను సందర్శించడం ద్వారా ఇంటి షెడ్యూల్‌ను ప్రారంభించాలని, సర్వేలో నిర్వహణను పటిష్టంగా చేపట్టి నాణ్యమైన అవుట్‌పుట్ పొందడానికి అవసరమైన సమయాన్ని కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బందికి ఆకర్షణీయమైన వేతనం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. సర్వే ను నిర్వహించడంలో క్షేత్ర స్థాయిలో గ్రామాలు, పట్టణాలను సందర్శించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సర్వే నిర్వహణపై ప్రతి రోజు పర్యవేక్షక సిబ్బందితో సమీక్ష నిర్వహించాలని అన్నారు. సర్వే గురించి టామ్ టామ్ బీట్ ద్వారా ప్రతి గ్రామంలో ప్రకటించాలని అన్నారు. సామాజిక కుల గణనను ప్రచారం చేయడానికి మీడియాను సమర్థవంతంగా ఉపయోగించాలని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# ఎనుముల కాదు..ఎగవేతల రేవంత్ రెడ్డి

(మొదటి తరువాయి)

తెలంగాణ అంటేనే ల పోరాటాల గడ్డ, చంద్రబాబు, వైఎస్ మీద పోరాటం చేసినోళ్లమని గుర్తు చేశారు. వనపర్తిలో నిర్వహించిన రైతాంగ, ప్రజా నిరసన సదస్సులో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదివేల మంది స్వచ్ఛందంగా తరలిరావడం చూస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద రైతులు ఎంత ఆగ్రహంగా ఉన్నారనే దానికి నిదర్శనమన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా అన్నడు చెయ్యలేదని.. పార్లమెంట్ ఎన్నికల్లో పంద్రాగస్టు వరకు చేస్తామని మాట తప్పారన్నారు. ఈయన చెబితే నమ్మరని దేవుళ్ల మీద ఒట్లు వేసిండని.. కురుమూర్తి, జోగులాంబ అమ్మవారు, లక్ష్మీనరసింహస్వామిపై ఒట్లు వేసి మాట తప్పారని హరీష్ రావు మండిపడ్డారు. రూ.45వేలకోట్లని.. రూ.29వేలకోట్లు అని.. రూ.17వేల కోట్లు చేసినట్లుగా ప్రచారం చేశారన్నారు. సగం మందికి సైతం రుణమాఫీ కాలేదన్నారు. కేసీఆర్ అందరికీ రైతుబంధు ఇస్తే నిబంధనలు పెట్టి రుణమాఫీ ఎగవేశారన్నారు. పాలకుడు దేవుళ్లపై ఒట్లుపెట్టి మాట తప్పితే రాష్ట్రానికి అరిష్టం అవుతుందని తాను దేవుడి దగ్గరకి వెళ్లానన్నారు. ప్రజల్ని కాపాడు.. పాపాత్ముడిని క్షమించమని వేడుకున్నానన్నారు. దానికి కూడా నా మీద కేసులు పెట్టారన్నారు. మోసం చేసినవు నీ పేరు ఏనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అన్నానన్నారు. పది నెలలు అయ్యింది మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేయలేదు అంటే బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెట్టారన్నారు. బిడ్డా రేవంత్ రెడ్డి నువ్వు నా మీద ఎన్ని కేసులు పెట్టినా.. నీ హామీలు అమలు చేసేదాకా నిన్ను ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రేవంత్ రెడ్డి అని పిలుస్తానని స్పష్టం చేశారు. రైతుబంధు, రుణమాఫీ, బీమా పేరిట రూ.1.50లక్షల కోట్లు కేసీఆర్ రైతులకు ఇచ్చిండు కానీ రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేసిండు. అన్ని పంటలకు బోనస్ అని చెప్పి, సన్నాలకు అని మాట తప్పాడు డెడ్‌లైన్, పేపర్ హెడ్‌లైన్ మారినయన్నారు.

# దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి తరువాయి)

జిల్లా తిరుమలాయపాలెం లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడారు. డిసెంబర్‌లోపే రూ.13 వేల కోట్ల రుణమాఫీ అమలు చేస్తాం అని అన్నారు. అర్హత ఉన్న పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను దీపావళి కానుకగా ఇవ్వబోతున్నాం. నాడు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఎలా ఇళు కట్టించారో ఇప్పుడూ అలాగే ఇస్తాం అని హామీ ఇచ్చారు. రైతులు తీసుకొచ్చిన పత్తిలో కోత విధిస్తే సహించేది లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వేబ్రిడ్జి కాటాలో తేడా వస్తే మిల్లు సీజ్ చేయిస్తామని హెచ్చరించారు. ఈ సంవత్సరం అధిక వర్షాలతో రైతులు పత్తి పంట నష్టపోయారు. అయితే రైతులకు నష్టం రాకుండా తొమ్మిది సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రితెలిపారు. ఇది రైతు పక్షపాత ప్రభుత్వం. వారికి ఎక్కడా ఇబ్బంది కలగకూడదని విప్లవాత్మక మార్పులు చేశాం. ఇప్పటికే రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం. రుణమాఫీపై ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నాయి. సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పాం.. ఇవ్వబోతున్నాం. ధాన్యంలో తేమ శాతం కోసం ఎండబెట్టుకుని తీసుకెళ్లాలి. సీసీఐ నిబంధనల ప్రకారం రైతులు పత్తిని తీసుకురావాలి. కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలి. రైతులు ఫిర్యాదు చేస్తే అధికారులపై చర్యలు తీసుకుంటాం. అన్నదాతలకు ఎక్కడా నష్టం కలగకుండా చూడాలి. వారి అవసరాలు, కష్టాలు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పొంగులేటి అన్నారు.

# దీపావళి వేడుకలు అయోధ్య సిద్ధం

(మొదటి తరువాయి)

ఏకంగా 25 లక్షల దీపాలు ఒకేసారి వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించింది. అయితే ఈ ఏడాది 28 లక్షల దీపాలతో కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాలని యూపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే అక్టోబర్ 30న జరిగే దీపోత్సవ్ వేడుకలకు అయోధ్యా నగరి ముస్తాబవుతోంది. సరయూ నదీ తీరంలో దీపోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 51 ఘాట్‌లలో ఒకేసారి 28 లక్షల దీపాలు వెలిగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 30 వేల మంది వాలంటీర్లు ఈ దీపోత్సవం కార్యక్రమంలో భాగం కానున్నారు. ఇక రామ మందిరం నిర్మాణం తర్వాత తొలి సారి జరుగుతున్న దీపావళి పండుగ కావడంతో ఈ దీపోత్సవాన్ని మరింత అద్భుతంగా నిర్వహించాలని యూపీ సర్కార్ భావిస్తోంది. ఇందులో భాగంగానే రామ మందిర సముదాయాన్ని పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరి స్తున్నారు. బుధవారం సాయంత్రం 6:30 గంటలకు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్.. సరయూ హారతి ఇస్తారు. అనంతరం నది ఒడ్డున దీపోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమాన్ని మొత్తం డ్రోన్ కెమెరాలతో చిత్రీకరిస్తూ దీపాలను లెక్కించనున్నారు. ఈ దీపోత్సవానికి అన్ని శాఖల మంత్రులు, ప్రభుత్వ అధికారులు హాజరుకానున్నారు. కార్యక్రమం అనంతరం లేజర్ షో ఏర్పాటు చేశారు.

# యువత తలచుకుంటే అద్భుతాలే

(మొదటి తరువాయి)

శాంతిభద్రతలు సరిగా లేకుంటే దేశంలోకి పెట్టుబడులు రావని, తీవ్రవాదులను కఠినంగా శిక్షిస్తున్నామన్నారు. విద్యుత్ ఉత్పత్తి పెంచి అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్నామని, విద్యుత్ కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని, వ్యవసాయ విధానంలో పెను మార్పులు తీసుకొచ్చామన్నారు.

# బూతుపురాణంలో కేసీఆర్ కుటుంబ దిట్ట

(మొదటి తరువాయి)

ఆ మేరకు మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బూతులు తిట్టేవాడు నోటీసిస్తే దానికి విలువ ఉంటుందా. నేనెప్పుడూ తిట్టలేదు.. కేవలం విమర్శ మాత్రమే చేశాను. కేటీఆర్ పంపిన నోటీసుకు నేను సమాధానం కూడా ఇచ్చాను.. అంతేకాదు నోటీసుకు నోటీసు కూడా ఇచ్చానని తెలిపారు. అలాగే జన్వాడ ఫామ్ హౌస్ ఘటనకు సంబంధించి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా కేంద్రమంత్రి విమర్శలు గుప్పించారు. ఫామ్ హౌస్‌లో దావతులు పెట్టడానికి సిగ్గుండాలని అన్నారు. దసరాకి దావతులు చేసుకుంటారు... దీపావళికి ఎవరైనా దావతులు చేసుకుంటారా. దీపావళికి దావతులు కాదు.. లక్ష్మి పూజలు చేసుకోవాలని అంటూ హితవుపలికారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామన్నారు. పోలీసులు దాడి చేసినప్పుడు రాజ్ పాకాల పోలీసులు పక్కనే ఉన్నారని.. తర్వాత మాయమైపోయాడన్నారు. ఫామ్ హౌస్‌లో కేసీఆర్ కొడుకు కుటుంబ సభ్యులను తప్పించింది ఎవరని ప్రశ్నించారు. చివరికి కొండను తవ్వి ఎలుకను కూడా రేవంత్ సర్కార్ పట్టలేకపోయిందంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఆర్ కే హెచ్ సర్కార్ నడుస్తోందని అంటే...రేవంత్, కేటీఆర్, హరీష్ రావు అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్‌ఎస్‌లో బావా బామ్మర్దుల పంచాయతీ నడుస్తోందన్నారు. కేసీఆర్ కొడుకుకి ట్విట్టర్ టిల్లు అని పేరు పెట్టినట్లు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు రెండూ ఒకటే అని అన్నారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ కొడుకు ఇద్దరూ ఒకటే అని.. తనకు భయపడి కేసీఆర్ కొడుకు నోటీసు ఇచ్చారన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఏమైనా అయితే కేసీఆర్ మాట్లాడరని.. జైలుకు వెళ్లినా స్పందించరన్నారు. కానీ కేసీఆర్ కొడుకు బావమరిదికి ఏమైనా అయితే మాత్రం.. డీజీపీతో మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్‌ను, బీఆర్‌ఎస్‌ను ధీటుగా ఎదుర్కొనే పార్టీ కేవలం బీజేపీ మాత్రమే అని స్పష్టం చేశారు. అలాగే రేవంత్ సర్కార్‌పై బండి సంజయ్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే మెడలు వంచుతామన్నారు. మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదని.. మూసీ పేరుతో పేదలు ఉసురు పోసుకుంటే ఊరుకోమని హెచ్చరించారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీని వెంటాడుతాం.. వేటాడుతామన్నారు. మంగళవారం విశాఖకు చేరుకున్న బండి సంజయ్ బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజును పరామర్శించారు. ఇటీవల విష్ణుకుమార్ రాజు మోకాలి ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ క్రమంలో ఉదయం ఆయన నివాసానికి చేరుకున్న బండి సంజయ్ ఆరోగ్య పరిస్థితిపై ఎలా ఉంది అని విష్ణు కుమార్ రాజును అడిగి తెలుసుకున్నారు.

# దేశంలో శవాలు పీక్కుతినే రాజ్యం

**-ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు**

**-ప్రజల గొంతుకగా కమ్యూనిజం**

**-సిపిఎం మిర్యాలగూడ మండల మహాసభలో జూలకంటి**




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
దేశంలో శవాలను పీక్కు తినే రాజ్యం ఏలుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్ పల్లి గ్రామంలో గొర్ల ఇంద్రారెడ్డి నగర్ లో సిపిఎం మండల 8వ మహాసభ పొదిల శ్రీనివాస్, సైదమ్మ, కందుకూరి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో శవాలను పీక్కుతినే పరిస్థితిలు వచ్చాయంటే ప్రభుత్వాల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు దేశంలో దుర్మార్గ, రాక్షస సాగుతుందని ప్రజల సంపదను కార్పొరేట్ సమస్యలకు అప్పనంగా అప్పుజెప్తున్నాడని ఆరోపించారు. పేద ప్రజల కనీస అవసరాలు అమలు చేయకుండా ప్రజలపై మోడీ ప్రభుత్వం భారాలు మోపుతున్నారని విమర్శించారు. దేశంలో కోటి 85 లక్షల కోట్ల రూపాయలు అప్పు ఉందని రాష్ట్రంలో 7.50 లక్షల కోట్లు అయిందని వీటన్నిటిని పరిగణలోకి తీసుకుంటే ప్రతి మనిషి పై మూడు లక్షల అప్పు ఉన్నదని చెప్పారు. అందరికీ ఉచిత విద్యా వైద్యం ఉపాధి ఉంటానికి ఇల్లు కనీస అవసరాలు కల్పించాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందన్నారు. ముందు వాటిపై దృష్టి సారించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజల సంపదను బడాబాబులకు అప్పజెప్పిన మోడీ ప్రభుత్వం పై దేశద్రోహం కేసు పెట్టాలని కోరారు. దేశ ప్రజల అవసరాలు తీర్చినప్పుడే నిజమైన దేశభక్తులని చెప్పారు. రాబోయే కాలంలో బిజెపి ఆర్ఎస్ఎస్ ఆగడాలనుంచి వేసేందుకు ప్రజలు రాజకీయంగా చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు ప్రజల గొంతుకగా కమ్యూనిజం నిలబడుతుందని, ఆ సైన్యం ఆశయం కమ్యూనిస్టులకే ఉందన్నారు. బిజెపి మోడీ వ్యతిరేకంగా భవిష్యత్తులో ప్రజా పోరాటాల నిర్వహించాలన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తికావచ్చిందని ఇప్పటివరకు ఇచ్చిన హామీల అమలు చేయడం లేదని విమర్శించారు. హామీల అమలు కోసం విధులు కొరత చూపడం సరైన కాదని హామీలు ఇచ్చేటప్పుడు ఎన్నికల ముందు రాష్ట్ర ఖజానా పరిస్థితి తెలియదా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ప్రజల కష్టాలు తీర్చాలని డిమాండ్ చేశారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎర్రజెండా సత్తా చాటాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పోరాటాల గడ్డగా పేరుందిన నల్గొండ జిల్లాకు పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పార్టీ విధానాలు సిద్ధాంతాలను ప్రజలకు తీసుకెళ్లి రాజకీయంగా చైతన్య పరచాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. గ్రామస్థాయిలో ప్రజా పోరాటాలు బలబడినప్పుడే పార్టీ బలోపేతం అవుతుందని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సాధించడం లేదని భవిష్యత్తులో బలమైన పోరాటాలు చేస్తామని చెప్పారు. అనంతరం కార్యసిగ నివేదిక సమర్పించగా సభ్యులు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీశ్ చంద్ర,రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, ఆయూబ్, చౌగాని సీతారాములు, వినోద్ నాయక్, ఎండి అంజాద్,సీనియర్ నాయకులు పగిదోజు రామ్మూర్తి, మాజీ వైస్ ఎంపిపి గోవర్దనా, గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి తిరుమలాయపాలెం మండల పర్యటన



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం తిరుమలాయపాలెం :**
ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... రైతులు తీసుకొచ్చిన పత్తి లో కోత విధిస్తే సహించబోమన్నారు.వేబ్రిడ్జి కాటాలో తేడా వస్తే మిల్లు సీజ్ చేయిస్తాం.ఈసంవత్సరం అధిక వర్షాలతో పత్తి పంట నష్ట పోయారు.రెండు లక్షల ఎకరాల్లో 20 టన్నుల పంట ఉత్పత్తి అవుతుంది.తొమ్మిది సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసాం.మద్దతు ధర ఇవ్వడం తో పాటు 12 శాతం ఉండే విధంగా చూసుకోవాలి.ఇది రైతుల పక్షపాత ప్రభుత్వం.రైతుకు ఎక్కడ ఇబ్బంది కలగొద్దని విప్లవాత్మక మార్పులు చేసాం.ఇప్పటికే 18వేల కోట్ల రుణమాఫీ చేసాం.రుణమాఫీ పై ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నారు.అర్హులైన రైతులందరికీ తల తాకట్టు పెట్టైన రుణమాఫీ చేస్తాం.డిసెంబర్ లోపే 13 వేల కోట్ల రుణమాఫీ అమలు చేస్తాం.అర్హులైన పేదలకు అందరికీ ఇందిరమ్మ ఇళ్ళు దీపావళి కానుకగా ఇవ్వబోతున్నాం.ఆనాడు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఎలా ఇల్లు కట్టిచారో ఇప్పుడు కూడా అలాగే ఇస్తాం.వరికి సన్నరకం వడ్లకు 500 బోనస్ ఇస్తామని చెప్పాము,ఇవ్వబోతున్నమ్ ధాన్యంలో తేమ శాతం కోసం ఎండబెట్టుకుని తీసుకుపోవాలి.సీసీఐ నామ్స్ ప్రకారం రైతులు పత్తిని తీసుకురావాలి.ఒక్క కేజీ తరుగు తీయొద్దు,కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలి.రైతులు పిర్యాదు చేస్తే అధికారులమీద చర్యలు తీసుకుంటాం.రైతులకు ఎక్కడ నష్టం కలుగకుండా చూడాలి.
రైతుల అవసరం, కష్టాలు తీర్చాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో గాంధీ కాంస్య విగ్రహం ఏర్పాటు

**-గాంధీ గ్లోబల్ సంస్థ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో మంగళవారం గాంధీ విగ్రహానికి గాంధీ గ్లోబల్ జ్ఞాన ప్రతిష్ట జిల్లా కార్యదర్శి పాలకుర్ల వెంకటేశం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్ముడు ఆలోచనలతో ప్రతిబంబిచేలా అతిపెద్ద విగ్రహం హైదరాబాదులో ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ మండల అధ్యక్షులు కాసుల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, కనకల కిష్టయ్య, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు బెలీదే నాగేశ్వర్, మాజీ సర్పంచ్ ప బ్బు ఉపేందర్ బోస్, ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ నాయకుడు కొండూరు భాస్కర్, జిల్లా సీనియర్ నాయకుడు ఈతాప రాములు,బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి,గంజి నారాయణ,బచ్చు శ్రీనివాస్,బోగిపర్తి సంతోష్ కుమార్, అప్పిశెట్టి సంతోష్ కుమార్,గజ్జెల అమరేందర్, శ్రీనివాస్,నువ్వుల శ్రీనివాస్,ఎమ్మె మల్లేశం తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన బద్దం రాజలింగం పెద్ద కుమారుడు బద్దం అయ్యప్పకు,దసరా పండుగ ముందు ఆక్సిడెంట్ కావడం జరిగింది, కాలుకు సర్జరీ చేశారు.సమాచారం తెలిసిన వెంటనే ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000/వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ జే ఆర్ ఫౌండేషన్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ మండల కార్యదర్శిగా నాగేల్లి రాజేష్



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
సమాచార హక్కు రక్షణ చట్టం 2005.నెక్కొండ మండల కార్యదర్శి గా నాగేల్లి రాజేష్ ని నియమించినట్లు సమాచార హక్కు రక్షణ చట్టం రాష్ట్ర కమిటీ సభ్యుడు చెట్టబోయిన విద్యాసాగర్ ఆదేశాల మేరకు వర్ధన్నపేట కన్వీనర్ ఎద్దు రాహుల్ నియమకం చేశారు.ఈ సందర్భంగా నాగేల్లి రాజేష్ సందర్భంగా మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతను అప్పజెప్పిన ఈ రాష్ట్ర కమిటీకి,జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతూ తన పై వున్నా బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని సమాచార హక్కు రక్షణ చట్టాన్ని ప్రజల్లోకి విస్తృతంగా అవగాహన కల్పించడానికి సహాయపడతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ధోని మహేందర్ పర్వతగిరి మండల్ సెక్రెటరీ పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్ లతో నష్టపోయి దొంగగా మారిన వ్యక్తి అరెస్టు




**తరంగాలు/వరంగల్ క్రైమ్:**
బెట్టింగ్ యాప్ కారణంగా నష్టపోయి చివరికి చోరీలకు పాల్పడతున్న దొంగను సిసిఎస్,కెయూసి పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసి, నిందితుడి నుండి పోలీసులు సూమారు 28లక్షల50వేల రూపాయల విలువగల 334గ్రాముల బంగారు,ఒక కిలో 640 గ్రాముల వెండి అభరణాలు, 13వేల రూపాయల నగదు, ఒక ద్విచక్రవాహనం, ఒక సెల్ఫోన్, చోరీలకు ఉపయోగించే సాధనాల పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వెల్లడించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు అనంతారం ఆదర్శ పాఠశాల,జూనియర్ కళాశాల విద్యార్థులు.....!!



**తరంగాలు ప్రతినిధి /మహబూబాబాద్:**
జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎస్.జి.ఎఫ్.ఐ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వివిధ రకాల క్రీడలలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ జి. ఉపేందర్ రావు తెలిపారు.రాష్ట్రస్థాయికి ఎంపికైన వారిలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో సెకండ్ ఇయర్ సిఈసి విద్యార్థిని డి. హరిక యూ /19 విభాగంలో 3000 మిటర్ల లో ప్రథమ స్థానం, ఫస్ట్ ఇయర్ ఎంపీసీ విద్యార్థి బి . సతీష్ యూ /19 విభాగం 3000 మిటర్ల లో ప్రథమ స్థానం సాధించి సరూర్ నగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అదేవిధంగా ఏ. రామ్ దీక్షిత్ యూ /17 విభాగంలో బాస్కెట్ బాల్ కేసముద్రంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. అదే విదంగా జి. శ్రీ చరణ్ 9 వ తరగతి విద్యార్థి ఉర్షు విభాగంలో కేసముద్రంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ జి. ఉపేందర్ రావు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిన విద్యార్థులను ప్రిన్సిపాల్ జి. ఉపేందర్ రావు, ఫిజికల్ డైరెక్టర్ కె ఏస్ వర్మ , బాస్కెట్ బాల్ కోచ్ కుమార స్వామి,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## సమగ్ర కులగణనపై బీసీ కుల సంఘాల సమావేశం.


**-లింగంగౌడ్**

**-30 10 2024 నవంబర్ 30న మిర్యాలగూడలోని ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ నందు**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
సమగ్ర కులగణన సర్వే నవంబర్ 6 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం అవుతున్న సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని అన్ని బీసీ కుల సంఘాలతో అక్టోబర్ 30న ఉదయం 11 గంటలకు ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ లో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల గణన సర్వేలో భాగంగా నవంబర్ 4న నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం లకు వస్తున్నటువంటి బీసీ కమిషన్కు బీసీ సమస్యలపైన బీసీ కుల సంఘాలుగా విజ్ఞప్తి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం







**-మహిళలు ఇంటి పరిసరాలలో కూరగాయలు ఆకుకూరల సాగు చేయాలి**

**-కుటీర పరిశ్రమలు గ్రామీణ సౌకర్యాలు కల్పించుకోవడం ద్వారా గ్రామాలు ఆర్థికంగా ఎదుగుతాయి**

**-వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలి**

**-స్వయం సహకార సంఘాలకు ఐదున్నర కోట్లు వడ్డీ లేని రుణం అందజేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**





**తరంగాలు /నర్సంపేట ఆర్:** సి మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.మంగళవారం నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా స్వయం సహకార సంఘాలకు కెనరా బ్యాంక్ వారి ఆధ్వర్యంలో నర్సంపేట మండలంలోని 11 గ్రామాలకు గాను 55 గ్రూపులకు ఐదున్నర కోట్ల రూపాయలు కుటీర పరిశ్రమలు ఇతర పరిశ్రమలకు గాను మహిళా సాధికారత కొరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల సహకారంతో తీసుకునే వడ్డీ లేని రుణాలను పూర్తిస్థాయిలో సద్వినియోగపరుచుకొని, మహిళలు ఆర్థికంగా ఎదగాలని గ్రామాలలో ఇంటి పరిసరాలలో కూరగాయల చెట్లు పెట్టడం,కోళ్లు మేకలు పెంపకం,పాల ఉత్పత్తులు చేయడం ద్వారా గ్రామాలు ఆర్థికంగా ఎదుగుతాయన్నారు. కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్ పాలసీలు చేసుకోవాలని సంవత్సర కాలం పాటు చేసిన కష్టం తో వచ్చిన డబ్బు ఒక్కరోజు అనారోగ్యంతో పోతుందని,అందువల్ల ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరికి సంవత్సరానికి 20 రూపాయలతో ఆరోగ్యాన్ని రక్షించుకోవడం కోసం హెల్త్ పాలసీలు తీసుకోవడం ద్వారా కుటుంబంలో ఆర్థికంగా చితికి పోకుండా ఉంటాయని సూచించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ అడిషనల్ డైరెక్టర్,ఎంపీడీవో, మండల సమైక్య అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.

## సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ సెమినార్

**-ఎం సి పి ఐ (యు) నుండి పోస్టర్ ఆవిష్కరణ**




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

నవంబర్ 7వ తేదీన హైదరాబాద్ బగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎం సి పి ఐ (యు) మరియు ఆర్ ఎం పి ఐ జాతీయ కమిటీల ఆధ్వర్యంలో "ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మతోన్మాద ఫాసిస్టు కార్పొరేట్ శక్తుల ప్రమాదం వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం అనే అంశంపై జాతీయ సెమినార్ జరగనుంది. ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలనే లక్ష్యంతో ఎం సి పి ఐ (యు) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 29వ తేదీన మిర్యాలగూడ పట్టణంలోని రౌండ్ దగ్గర కరపత్రం మరియు పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా ఎం సి పి ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉన్న అన్ని స్వతంత్ర ప్రభుత్వ వ్యవస్థలను నీరుగార్చి, అధ్యక్షత తరహా నియంతృత్వ ఫ్యాసిస్టు పాలన వైపు అడుగులు వేస్తోందని వ్యాఖ్యానించారు. ఇందుకు వ్యతిరేకంగా వామపక్ష కమ్యూనిస్టు పార్టీలన్నీ ఐక్య కార్యాచరణను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. పాలస్తీనా సమస్యకు అండగా నిలబడాల్సిన భారత విదేశాంగ విధానం ఇప్పుడు కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను రక్షించడానికి మారిందని విమర్శించారు. ప్రత్యేకంగా ఆదాని కంపెనీ డ్రోన్ల సరఫరా ద్వారా కార్పొరేట్లకు మద్దతు ఇస్తున్న ప్రభుత్వం, కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడే విధంగా మారిందని వివరించారు. అక్టోబర్ విప్లవ విశిష్టతను గుర్తింపజేసుకుంటూ నవంబర్ 7వ తేదీన జరిగే ఈ జాతీయ సెమినార్‌కు ప్రజలు, ప్రజాస్వామికవాదులు, విద్యార్థులు, యువజన మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి, జిల్లా నాయకులు హరీష్, భరత్, మురళి, రవి, మౌనిక, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక టైల్స్ కార్మికులకే ఉపాధి అవకాశాలు కల్పించాలి

**-కాకతీయ టైల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జన్ను సునీల్**



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** వరంగల్ నగరంలోని స్థానిక టైల్స్ కార్మికులకే ఉపాధి అవకాశాలు కల్పించాలని కాకతీయ టైల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జన్ను సునీల్ అన్నారు.మంగళవారం శివనగర్ లోని కార్యాలయంలో జరిగిన సమావేశంలో జన్ను సునీల్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న టైల్స్ కార్మికులు తమ వృత్తి చేసుకుంటూ తమ జీవితాన్ని కొనసాగిస్తున్నారని అరకొర ఉపాధితో తమ జీవితాలు నెట్టుకొ స్తున్న తరుణంలో ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన కార్మికులు తక్కువ రేట్లకే టైల్స్,గ్రెనేట్ పనులు చేస్తూ స్థానికుల ఉపాధి అవకాశాలపై దెబ్బ కొడుతున్నారని జన్ను సునీల్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులే పనులు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో ఇతర రాష్ట్రాల వారు వచ్చి తిష్ట వేసి స్థానిక కార్మికుల ఉపాధి దెబ్బతీస్తున్నారని అన్నారు. కొన్ని గ్రెనేట్ టైల్స్ షాపు యజమానులు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారికి వంత పాడుతూ స్థానికులకు అన్యాయం చేస్తున్నారని ఇది స్థానిక కార్మికులకు తీరని కష్టాలను తెచ్చిపెడుతుందని అన్నారు.స్థానిక జిల్లా కార్మికులకే ఉపాధి అవకాశాలు కల్పించాలని పలుమార్లు జిల్లా అధికారులకు,లేబర్ అధికారులకు వినతి పత్రం సమర్పించామని అయినా వారి నుండి ఎలాంటి స్పందన లేదని సునీల్ వెల్లడించారు. వెంటనే జిల్లా అధికారులు,లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు స్పందించి స్థానికులకే టైల్స్, గ్రెనేట్స్ పనులలో ఉపాధి అవకాశం కల్పించాలని లేనిచో జిల్లా వ్యాప్తంగా కార్మికులను కూడగట్టుకుని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని జన్నుసునీల్ హెచ్చరించారు.ఈ సమావేశంలో బరిగల ప్రమోద్,కోశాధికారి సింగరపు బాబూరావు,పాకల రాజు,జన్ను యాదగిరి, సింగారపు ప్రకాష్,మచ్చ కోటేశ్వర్,బొజ్జ రంజిత్, శ్యామల సతీష్,మచ్చ సురేష్, గొర్రె శివ పాల్గొన్నారు.

## ట్రస్మా నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

ట్రస్మా మిర్యాలగూడ పట్టణ మరియు డివిజన్ నూతన కార్యవర్గాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అభినందించారు. ట్రస్మా పట్టణ అధ్యక్షులుగా బొడ్డుపల్లి వరప్రసాద్, కార్యదర్శిగా ఓరుగంటి శ్యాంసుందర్, కోశాధికారిగా పాశం శ్రీధర్ రెడ్డి, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులుగా కందాళ శ్రీనివాసచారి, కార్యదర్శిగా కందిమల్ల దామోదర్, కోశాధికారిగా సాలెం వెంకటేశ్వర్లు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మరియు జిల్లా స్థాయి నాయకులు వంగాల నిరంజన్ రెడ్డి, రామకవచం నాగరాజు, అలుగుబెల్లి శ్రీనివాసరెడ్డి, కుందూరు శ్యాంసుందర్ రెడ్డి, ముక్కమాల రాం మోహన్, గాదె రవీందర్ రెడ్డి, రాములు, పోలగాని సాయి శ్రీనివాస్ లు పాల్గొని నూతన కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## డాక్టర్ మూసా ఆలీ ఖాన్ కు కింగ్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్ సొసైటీ ఆధ్వర్యంలో, యస్ నాని మరియు వి. లక్ష్మీ నేతృత్వంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో మిర్యాలగూడకు చెందిన ప్రఖ్యాత నటుడు, సామాజిక సేవకుడు డాక్టర్ మూసా ఆలీ ఖాన్ ను ఘనంగా సత్కరించారు. ఆయన చేస్తున్న సామాజిక, కళా, సాంస్కృతిక సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును కింగ్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ద్వారా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మూసా అలీ ఖాన్ మాట్లాడుతూ, ఈ అవార్డు నాపై మరింత బాధ్యతను పెంచింది. మీ అందరి ఆశీర్వాదంతో నేను మరింత సేవ చేస్తూ, కళాకారుడిగా ఎల్లప్పుడూ మీతోనే ఉంటాను, అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పానవంబర్ 4న మాదిగ మాదిగ ఉపకులాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ఆత్మీయ సమ్మేళనం పాల్గొని డాక్టర్ మూసా ఆలీ ఖాన్ కు అభినందనలు తెలియజేశారు.

# జనార్దన్ గౌడ్ పార్థివ దేహానికి మోకుదెబ్బ నాయకుల నివాళి

**తరంగాలు/నర్సంపేట ఆర్సి:**

నర్సంపేట మండలం ద్వారకపేట గ్రామానికి చెందిన సట్ల జనార్దన్ గౌడ్ అనారోగ్యంతో మంగళవారం ఉదయం స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ కీ. శే. జనార్దన్ గౌడ్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను రమేష్ గౌడ్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు . ఈ కార్యక్రమం లో మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకన్న గౌడ్,రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ రామసహాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు శీలం వీరన్న గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్,జిల్లా సలహాదారులు మాచర్ల ఐలుమల్లు గౌడ్, ఆర్టీసి జెఏసి నాయకులు వేముల రవి గౌడ్,గౌడ సంఘం నాయకులు



బూర్గు సాంబయ్య గౌడ్,సట్ల నర్సయ్య గౌడ్,సట్ల సతీష్ గౌడ్,కుర్ర వెంకన్న గౌడ్,కుర్ర రాజు గౌడ్,కొయ్యేడి శ్రీనివాస్ గౌడ్,రామగిరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 18,500 కోట్ల విద్యుత్ భారాన్ని ఆపడంలో విజయం సాధించినందుకు బిఆర్ఎస్ సంబరాలు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపైన వేయాలనుకున్న 18,500 విద్యుత్ చార్జీల భారాన్ని ఆపిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రజల తరఫున సంబరాలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు ఇచ్చిన పిలుపు మేరకు, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచ కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను ,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కొనతం యాకూబ్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాల్లో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచని బిఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా కేవలం 10 నెలల్లోనే 18,500 కోట్ల రూపాయల విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలను ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించాలని పబ్లిక్ హియరింగ్ లో పాల్గొని ఈ ఆర్ సి ని ఒప్పించగలగడం జరిగినది. మొత్తం ఉమ్మడి రాష్ట్ర చరిత్ర నుంచి మొదలుకొని ఇప్పటిదాకా ప్రధాన ప్రతిపక్షం యొక్క వాదనలోని సహేతుకతను, న్యాయాన్ని విని సంపూర్ణంగా చార్జీల పెంపు ప్రతిపాదనలను ఈ ఆర్ సి తిరస్కరించడం ఇదే మొదటిసారి అని అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను వినిపించిన ఇలాంటి సందర్భం చారిత్రాత్మకం అన్నారు. రాష్ట్ర ప్రజల పైన అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని సరైన పద్ధతిలో శాస్త్రీయంగా ఈ ఆర్ సి ముందు ఉంచడంలో విజయం సాధించామన్నారు. పార్టీ అధినేత కేసిఆర్ ఆదేశాల మేరకు స్వయంగా కేటీఆర్ తో పాటు మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఇతర సీనియర్ నాయకులు రాష్ట్ర ఈఆర్సీ నీ కలిసి విద్యుత్ చార్జీల పెంపును ఆపాలని కోరారు. ఆ తర్వాత జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో మాజీ మంత్రులు ప్రశాంత్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారీ పాల్గొని ప్రజల తరపున వాదనలను గట్టిగా వినిపించారన్నారు . ఈ ఆర్ సి ప్రజల నుంచి వచ్చిన తీవ్రమైన వ్యతిరేకతను, ప్రజాభిప్రాయ సేకరణను, ప్రధాన ప్రతిపక్షంగా తాము వినిపించిన వాదనలను పరిగణలోకి తీసుకొని ప్రజల పైన భారీ విద్యుత్ భారాన్ని మోపకుండా ప్రభుత్వాన్ని నియంత్రించిన తీరు గొప్పది అన్నారు. ప్రజల పైన భారీ విద్యుత్ భారం మోపకుండా ప్రజల పక్షాన నిలిచిన ఈ ఆర్ సి కి కూడా ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్, మంచే గోవర్ధన్,దబ్బేటి శైలజ,మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పద్మారెడ్డి, వార్డ్ అధ్యక్షులు ఆన్నందాసు విద్యాసాగర్,తాటి లక్ష్మణ్, సుధగాని వెంకన్న,జిల్లా యువజన నాయకులు కురెళ్ళ పరమేష్, చొల్లేటి నరేష్,మొరిగాల శ్రీను, సోషల్ మీడియా కన్వీనర్ జిట్ట సాయి కుమార్,నాయకులు అమరేందర్,కల్వల శోభన్, జంగ నరేష్, అన్నందాసు మచ్చగిరి, చుక్క అశోక్,కూరెళ్ల రమేష్, బందెల శ్రీను,దాసరి నరేష్,బుర్ర వెంకన్న,రుద్రపెల్లి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## చెడుపల్లి ఇద్దయ్య పాడెమోసిన అల్లం నాగేశ్వర్ రావు



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చెడుపల్లి ఎలేందర్ తండ్రి చెడుపల్లి ఇద్దయ్య గుండెపోటుతో మృతి చెందిగా వారి పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అలాగే ఇద్దయ్య అంతిమయాత్రలు పాల్గొని పాడే మోసి ఎలెందర్ కుటుంబానికి మనో ధైర్యం కల్పించారు.

## ప్రజలు సుభిక్షంగా ఉండాలని షిరిడి సాయి నగర్ లో హరీష్ నాయక్ ప్రత్యేక పూజలు



**తరంగాలు/ ప్రతినిధి, కే సముద్రం:**
కేసముద్రం మండల మాజీ బీఆర్ఎస్ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా మహారాష్ట్రలోని సాయినాథ్ షిరిడి సాయిబాబా దర్శనం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మండల మరియు గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో,అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ దేవుఎన్ని ప్రార్థించడం జరిగిందనీ తెలిపారు.

## ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ నాయి**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ అక్టోబర్ 29,నాయి బ్రాహ్మణుల (మంగలి)కుల దైవమైన ధన్వంతరి జయంతి వేడుకలను మంగళవారం మిర్యాలగూడ సుందర్ నగర్ లోని నాయి బ్రాహ్మణ సంఘం ఆఫీసు నందు రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిదర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు రాయించు నరసింహ తో కలిసి ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం అలగడప గిరిధర్ నాయి మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కులదైవమైన ధన్వంతరి జయంతిని ప్రతి సంవత్సరం జరుపుకోవాలని అన్నారు. నాయి బ్రాహ్మణులు అందరూ కలిసిమెలిసి వుండి సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని,నూతన భవనాన్ని ఏర్పాటు చేసుకోవడానికి అందరి సహకారం ఉండాలన్నారు.నాయి బ్రాహ్మణుల కులదైవమైన ధన్వంతరి జయంతి వేడుకలను నాయి బ్రాహ్మణుల కుటుంబ సభ్యుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయి బ్రాహ్మణ పెద్దలు,గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, స్వామి,వెంకట్,వెంకటయ్య,నెమ్మికంటి నరసింహ, వెంకన్న, శ్రీకాంత్, సత్యనారాయణ, నగేష్, వీరయ్య, కిట్టు, కిరణ్,సైదులు, లింగయ్య, పాండు, పట్టణ నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 4న మాదిగ మాదిగ ఉపకులాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ఆత్మీయ సమ్మేళనం

**-జయప్రదం చేయాలని మాదిగ జేఏసి నాయకుల పిలుపు**



**తరంగాలు/పర్వతగిరి:**
మంగళవారం రోజు పర్వతగిరి మండల కేంద్రంలో మాదిగ మాదిగ ఉప కులాల మండల స్థాయి సమావేశానికి వల్లందాస్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మిద్దపాక రవీందర్,జన్ను నరసయ్యలు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గం లోని హాసన్ పర్తి మండల కేంద్రంలోని కేయల్ఎన్ గార్డెన్ లో జరుగు మాదిగ మాదిగ ఉపకులాల సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలకు సంఘాలకు అతీతంగా మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం సదస్సును మాదిగ జాతి బిడ్డలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని మాదిగ జేఏసి నాయకులు మిద్దెపాక రవీందర్ జన్ను నరసయ్య లు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు జన్ను రాములు, కంజర్ల మహేష్,జక్కి శ్రీకాంత్, మారపెల్లి ఎల్లయ్య,మసాని యాకుబ్,గబ్బట నరసయ్య, జంగిలి యాకయ్య,చిన్నపాక శ్రీనివాస్,జంగిలి భాస్కర్, బోట్ల మధు,తాటికాయల నరసయ్య,వల్లందాసు వెంకటేశ్వర్లు నరకుడు యాకయ్య,మంద కొమురయ్య,కందికట్ల శైలబ్ బాబు,బొక్కల ప్రభాకర్,గడ్డం ఉదయ్,రాపాక శ్రీనివాస్ జీడీ గటయ్య,వల్లందాసు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గారే కమలాకర్ కుటుంబాన్ని పరమర్శించిన మాదిగ జాక్ నాయకులు



**తరంగాలు/పర్వతగిరి:**
రాయపర్తి మండలం పెరికవేడు గ్రామానికి చెందిన గారే జయరాజు సోదరుడు గారే కమలాకర్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా మంగళవారం రోజు పెరికవేడు గ్రామం లో వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి వారి చిత్ర పటానికి పూలమాలతో సంతాపం తెలియజేసిన వారిలో జంగిలి బాబు,మాసాని యాకూబ్,చిన్నపాక శ్రీనివాస్, వల్లందాస్ వెంకన్న,కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడాలి




**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
విద్య రంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు విద్యార్థులు ముందుండాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు బాణోత్ సింహాద్రి అన్నారు. మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం మండల నాయకులు చరణ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సింహాద్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్లు తక్షణమే విడుదల చేయాలని, అదేవిధంగాపెరిగినధరలకనుగుణంగా మేస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని ,స్కాలర్షిప్స్ పెంచాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యాశాఖకు ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం అంటే ముమ్మాటికి విద్యా వ్యతిరేక ప్రభుత్వమే అని అన్నారు.అందుకోసం మండలం లో భవిష్యత్తు ఉద్యమాల కోసం నవంబర్ 6 న ఎస్ఎఫ్ఐ మండల మహాసభలు నిర్వహిస్తున్నామని వారి తెలిపారు.ఈ సమావేశంలో అరుణ్,ధీరజ్,మోహన్, అభినయి,యశ్వంత్,వీరన్న,నరహరి,సాయి రామ్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


## టైజా ఆధ్వర్యంలో కొడారి వెంకటేష్ కు సన్మానం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
తెలంగాణ యాదవ జర్నలిస్ట్ అసోసియేషన్ (టైజా) ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పులే జాతీయ అవార్డు గ్రహీత కొడారి వెంకటేష్ యాదవ్ ను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ యాదవ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్ మాట్లాడుతూ భారత దేశంలో 27 రాష్ట్రాల్లో విస్తరించిన బహుజన సాహిత్య అకాడమీ, కొడారి వెంకటేష్ సేవలను గుర్తించి మహాత్మా జ్యోతిభా పూలే జాతీయ అవార్డును అందజేయడం చాలా అభినందనీయం అని అన్నారు. కొడారి వెంకటేష్ కు భవిష్యత్తులో మరెన్నో అవార్డులు, రివార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు పసుల నర్సింహులు యాదవ్ , జిల్లా కమిటీ సభ్యులు ఎల్లముల వెంకటేష్ యాదవ్, విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా సెక్రెటరీ బింగి జంగయ్య యాదవ్, నాయకులు ప్రవీణ్ లు పాల్గొన్నారు.

## రాధమ్మ భౌతిక దేహానికి నివాళులర్పించిన...

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి...**



**తరంగాలు /నర్సంపేట ఆర్సి:**
దుగ్గొండి మండలం గిర్నిబావి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ అనువుల రాజిరెడ్డి తల్లి అనువుల రాధమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.విషయం తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి,రాధమ్మ భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే తో పాటు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి,దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్ రెడ్డి,గిర్నిబావి గ్రామ పార్టీ అధ్యక్షులు పెండ్లి వెంకటేశ్వర్లు, నర్సంపేట ఏఎంసి డైరెక్టర్ హింగే రామారావు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి,వెంకటాపురం మాజీ సర్పంచ్ హింగోలి రాజేశ్వర్ రావు,సీనియర్ నాయకులు డ్యాగం శివాజీ, పొగాకు వెంకన్న, మండల, గిర్నిబావి గ్రామ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసిటియు రాష్ట్ర కమిటీలో కేసముద్రం నాయకులకు స్థానం

**-రాష్ట్ర కమిటీ సభ్యులుగా మరిపెల్లి మొగిలి,జాటోత్ బిచ్యానాయక్ నియామకం**



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** ఎంసిపిఐ అనుబంధ సంఘం అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం (ఏఐసిటియు) రాష్ట్ర కమిటీ లో కేసముద్రానికి సముచిత స్థానం దక్కింది.కరీంనగర్ లో ఈనెల 28,29 తేదీల్లో నిర్వహించిన ఎఐసిటియు రాష్ట్ర ప్రధమ మహాసభలను సభల్లో కేసముద్రానికి చెందిన మర్రిపెల్లి మొగిలి, జాటోత్ బిచ్యానాయక్ లను రాష్ట్ర కమిటీ సభ్యులుగా నియమించారు.ఈ మేరకు ఎఐసిటియు రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి నర్సయ్య,కార్యదర్శి చంద్రశేఖర్ ఆదేశాలు జారీ చేసినట్లు మర్రిపెల్లి మొగిలి, జాటోత్ బిచ్యానాయక్ లు కేసముద్రంలో మంగళవారం తెలిపారు. కార్మిక సమస్యలపై నిరంతరం పోరాటం చేసే బాధ్యతను రాష్ట్ర నాయకత్వం తమకు అప్పగించిందని తెలిపారు.తమకు రాష్ట్ర కమిటీ లో స్థానం కల్పించినందుకు ఎఐసిటియు రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి నర్సయ్య,కార్యదర్శి చంద్రశేఖర్ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# పెండింగ్ స్కాలర్షిప్పు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి



**తరంగాలు /ప్రతినిధి, కే సముద్రం:** రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ 6,200 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని పిడిఎస్ మహబూబాబాద్ జిల్లా నాయకులు భూక్యా రవీందర్ అన్నారు. కేసముద్రం ఎమ్మార్వో కార్యాలయంలో పిడిఎస్ ప్రతినిధి బృందం వినతిపత్రం సమర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం సమస్యల పరిష్కారానికి తగిన విధంగా బడ్జెట్ కేటాయించకుండా మాటలతో కాలయాపన చేస్తుందని అన్నారు.ఫలితంగా స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ అందక దళిత,గిరిజన,బడుగు బలహీన వర్గాల విద్యార్థుల చదువులు మధ్యలో ఆగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ చార్జీలు నెలకు 2,500 వరకు కాస్మోటిక్ చార్జీలు 500 వరకు పెంచాలని,ప్రభుత్వ విద్యాసంస్థలలో కనీస మౌలిక వసతులను కల్పించాలని నందీశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.స్పందించిన డిప్యూటీ ఎమ్మార్వో ఉన్నతాధికారులకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ నాయకులునవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఈగ మల్లేశం "పరామర్శ,ఆర్థిక సహాయం"



**తరంగాలు/ ఐనవోలు :** ఐనవోలు మండలం గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన కీ.శే.గబ్బెట మొండయ్య (70) ఇటీవల అనారోగ్యకారణంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు గబ్బెట రాజయ్య, గండి రమేష్,సిలువేరు కుమార స్వామి,హరిబాబు, కరిమిళ్ళ సంపత్ రావు,గోపి, ఎల్లయ్య,రాజు, చేరాలు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన హనుమంతరావు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్గా ఎం హనుమంతరావు సోమవారం రోజు సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు.

# ఆత్మకూరు(ఎం)లో బెల్టుషాపులకు అమ్మేందుకు ప్రత్యేక హెూల్ సేల్ కౌంటర్ తెరిచిన మద్యం వ్యాపారులు

**-సిండికేట్ అయి వైన్స్ నడుపుతున్న యజమానులు**

**-మోత్కూర్ కి చెందిన ఒక విలేకరి కనుసన్నల్లో నడుస్తున్న అక్రమ వ్యాపారం**

**-మంచి బ్రాండ్ మందు అందని ద్రాక్ష పండు కథే**

**-ఎక్సైజ్ అధికారులు మాముళ్ల మత్తులో మునిగిపోవడంతో సరైన పర్యవేక్షణ లేదు అంటున్న ప్రజలు**

**-అక్రమ బెల్ట్ షాపులపై ఫిర్యాదు చేయాలన్న సి ఐ సోలోమన్ రాజు**





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని బెల్ట్ షాపుల భరతం పడుతున్న స్థానిక పోలీసులు. సి ఐ సోలోమన్ రాజు ఆధ్వర్యంలో అక్రమ బెల్ట్ షాపులకు అడ్డుకట్ట. ప్రజల ఫిర్యాదులతో గ్రామాల్లో బెల్ట్ షాపులపై రైడ్స్ బెల్ట్ షాపులు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తున్న పోలీసులు. గ్రామాల్లో అక్రమ బెల్ట్ షాపులపై ప్రజలు , మహిళలు ఫిర్యాదు చేయాలన్న సీఐ సోలోమన్ రాజు. ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని వైన్స్ షాపులు సిండికేట్ అయి బెల్ట్ షాపులకు అమ్మేందుకు ప్రత్యేక హెూల్ సేల్ కౌంటర్ తెరిచి మద్యం అమ్మకాలు చేస్తున్న వైన్స్ ల వ్యాపారులు. వారు ఒక్కో బాటిల్ పై 8 శాతం అక్రమంగా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అక్రమ మద్యం అమ్మకాల వెనుక మోత్కూర్ కి చెందిన ఒక విలేకరి కనుసన్నల్లో నడుస్తున్న అక్రమ వ్యాపారం . ఎక్సైజ్ పోలీసులు మామూళ్ల మత్తులో పట్టించుకోని వైనం . మద్యం ప్రియులకు మంచి బ్రాండ్ మందు అందని ద్రాక్ష పండు కథలాగే అయింది . మద్యం బెల్టు షాపులకు తరలి పోవడంతో వచ్చేవారికి అడిగిన బ్రాండ్లు ఇవ్వక నాసిరకం మద్యం అంటకడుతున్నారు అంటున్న మద్యం ప్రియులు.వైన్స్ లపైన ఎక్సైజ్ అధికారులు




సరియైన పర్యవేక్షణ లేకపోవడమే అంటున్న మద్యం ప్రియులు. రోజుకో కొత్త కొత్త పేర్లతో అమ్ముతున్న బీర్లను చూసి యువత గూగుల్ లో సెర్చ్ చేసుకొని తాగే రోజులు వచ్చాయాని వాపోతున్నారు .

# లండన్ లో ఉన్న థేమ్స్ నదిలా మన మూసి నదిని కూడా అభివృద్ధి చేసుకుందాం







**-ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లండన్ పర్యటనలో భాగంగా ఎన్ఆర్ఐలుమీట్ మరియు గ్రీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నారైలు ముఖ్యపాత్ర వహించారన్నారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా వివిధ దేశాల్లో పర్యటించి ముఖ్యమంత్రి మరియు మంత్రివర్గ సభ్యులు అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే రాష్ట్రానికి 40 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. తెలంగాణలోని యువత ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా సరే ఉద్యోగాలు వ్యాపారాలు చేసుకునే విధంగా వారిని తీర్చిదిద్దడానికి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని స్థాపిస్తున్నామని తెలియజేశారు. మూసీ నది ప్రక్షాళన కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలో ఉన్న నగరాలతో పోటీపడే విధంగా మూసీ నదిని అభివృద్ధి చేసి పెట్టుబడులు వ్యాపార కార్యక్రమాలు పెంపొందించేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుందన్నారు. లండన్ లోని థీమ్స్ నది మరియు దక్షిణ కొరియా రాజధాని సియోల్ లో ఉన్న చుంగెచాన్ నదుల కంటే కూడా గొప్పగా మూసి నదిని ప్రక్షాళన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు వాటి అమలు విధానంలో ఎన్నారైలు కూడా తమ సూచనలను, సలహాలను ఇచ్చి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించింది. వాటికి సంబంధించిన వ్యవహారంలో భాగస్వామ్యం ఉన్న ఎంతటి పెద్దలపైన రాష్ట్ర ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఎన్నారై విభాగం ప్రతినిధులు గంప వేణుగోపాల్ , సుధాకర్ గౌడ్, సుబ్బురు శ్రీకాంత్ మరియు ఇతర ఎన్నారై ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# ఐకెపి, మార్కెట్లకు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చెపట్టాలి

**-సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా అత్మకూరు(ఎం)మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఐకెపి కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మంగళవారం రోజున తుక్కపురం గ్రామంలోని మార్కెట్లో వరి ధాన్యాన్ని పరిశీలించి వేముల భిక్షం మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఇప్పటికే రైతులు 70 శాతంపైగా వరి చెల్లు కోసి ధాన్యాన్ని మార్కెట్లోకి తీసుకొచ్చారని అన్నారు. మార్కెట్లల్లో సరైన సౌకర్యాలు లేకపోవడం, వరి ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి పట్టాలు లేకా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. గత పంట సందర్భంలో ధాన్యం కొనుగోలు వెను వెంటనే చెయ్యకపోవడంతో వర్షాలు పడి ధాన్యం తడిసి మోలకెత్తడంతో రైతులు ఆ ధాన్యాన్ని అమ్మడం కోసం అనేక ఇబ్బందులు పడి తక్కువ ధరకు అమ్ముకున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గత అనుభవాలు దృష్టిలో ఉంచుకొని వెంటనే స్పందించి అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని భిక్షం డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తమ ఎన్నికల వాగ్దానాలలో వరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి నేడు మాట మార్చి సన్నాలకు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పడం సరైనది కాదని దీనిని పూర్తిగా విరమించు కోవాలని రైతులు పండించిన అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు చేస్తున్న సందర్భంలో ఎక్కడ కూడా రైతులకు నష్టం జరగకుండ చూడాలని, కొనుగోలు చేసే సందర్భంలో రైతులకు వివిధ రకాల కారణాలు చూపి కోత విధించకుండ చూడాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరను ఇస్తూ క్వింటాలు ధాన్యానికి ఏమాత్రం తరుగు తీసేయకుండా కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భిక్షం కోరినారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు మల్లెల శ్రీశైలం,ఎరుకల స్వామీ, మరుపాక కార్తీక్,యట మహేష్, చెరుకు శ్యామల,చెరుకు శివ, భిక్షం తదితరుల పాల్గోన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI TELTEL/2022/83463

# కందికొండ జాతరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలి

**-కందికొండ జాతర పనులను పరిశీలించిన డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్**



**తరంగాలు/కురవి:** కార్తిక పౌర్ణమి రోజున జరిగే తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన కందికొండ జాతరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని,డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ కార్యనిర్వహక కమిటీ కి సూచనలు చేశారు.వరదప్రవాహానికి కొట్టుకుపోయిన మట్టి రోడ్లను త్వరగా పునః ప్రారంభం చేయాలని అధికారులను ఆదేశించారు.10 సంవత్సరాలు నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం కందగిరి జాతర అభివృద్ధికి తోడ్పడలేదని,రోడ్డు మరమ్మతులను గాలికి వదిలేసారని,అభివృద్ధి పనులు శంకుస్థాపనలకే పరిమితనాయ్యాయని మండిపడ్డారు.జాతర పేరు చెప్పి అభివృద్ధి చేయక నిధులన్నీ హాంఫట్ చేశారని వాపోయారు.అధికారులు రోడ్ల మరమ్మతులు త్వరగా పూర్తిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని,ప్రతి ఒక్కరు సహకరించాలని ఆ కందికొండ లక్ష్మీ నరసింహ స్వామి దయతో అందరూ సుఖ శాంతులతో ఉండాలని వారు కోరారు.ఎలాంటి ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా పోలీస్ అధికారులతో సమావేశమై వారికి తగిన సూచనలు చేసి భక్తులకు ఎలాంటి అసౌర్యాలకు గురి కాకుండా చూడాలని పోలీస్ అధికారులకు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బండి వెంకటరెడ్డి,కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్,ఎస్సీసెల్ జిల్లాఅధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్,మాజీ పిఎసియస్ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి,కురవి దేవాలయ చైర్మన్ కోర్ని రవీందర్ రెడ్డి,మాజీ ఆలయ చైర్మన్ రాము నాయక్, మరిపెడ మండల పార్టీ అధ్యక్షులు రఘువీరురెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి,సీనియర్ నాయకులువేణుగోపాల్ రెడ్డి,డోర్నకల్ యూత్ ఉపాధ్యక్షులు ఇస్లావత్ సుధాకర్,మండల యూత్ నాయకులు కోర్ని అనిల్,మాజీ సర్పంచ్ పద్మ,కందికొండ గ్రామ పార్టీ అధ్యక్షులు దువ్వ సైదులు,అయ్యగారి పెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ కుమార్ దేశ్ మొఖ్,గ్రామ ఉపాధ్యక్షులు బత్తుల వీరన్న,గ్రామ నాయకులు ముత్తిలింగం, సిలివేరి ఉపేందర్,యాకూబ్ పాషా, మైనారిటీ సెల్ అధ్యక్షుడు పాషా, అధికారులు,పోలీస్ సిబ్బంది,మండల నాయకులు, యువత,ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గారే కమలాకర్ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**తరంగాలు/పర్వతగిరి:** పర్వతగిరి ఎన్ హెచ్ ఆర్ సి లీడర్ గారే జయరాజ్ సోదరుడు గారే కమలాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా 11 రోజు కార్యక్రమం స్వగ్రామమైన రాయపర్తి మండలం పెర్కవేడు గ్రామంలో మంగళవారం రోజు జరిగింది.ఈ సందర్భంగా పర్వతగిరి మండల మాజీ జెట్పిటీసి మేడిశెట్టి రాములు,పిఏసిఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్,పర్వతగిరి మాజీ సర్పంచ్ గోనే సంపత్, నాయకులు యాకంతం తదితరులు గారే జయరాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం రోజు ప్రారంభించిన ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సంబంధిత స్థానిక అధికారులు, కాంగ్రెసు పార్టీ నాయకులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## జై భీం ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులుగా వెల్వర్తి శ్రీనివాస్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో జై భీమ్ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. సొసైటీ జిల్లా గౌరవ అధ్యక్షులుగా కర్తాల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులుగా వెల్వర్తి శ్రీనివాస్ ఈ కమిటీని సీనియర్ నాయకులు జలీల్ మరియు కొమ్ము జగదీష్ బాబు ఆధ్వర్యంలో ఈ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గూడ నర్సింగరావు, ఎస్కే నిజాం, కర్కాల నరేష్, యాట మధు, పోకల దశరథ,ఎండీ మజీదు,ఎండీ సిద్ధిక్, పాశం రాజు, ఎస్కే జాంగిర్, మరి వినయ్, మాటూరి నాగరాజ్, బండారి సుమన్, బాసాని నవీన్, పొట్ట నరేష్,జె మధు, కే నాగేష్, అనిల్, దర్గా రమేష్, ఎండీ మోసిన్, బక్కని ఉప్పలయ్య, బి రాములు, నరసింహ, మంద వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

**-పది వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య...**



**తరంగాలు/రఘునాథ్ పల్లి:** రఘునాధపల్లి మండలం శ్రీమన్నారాయణపురం గ్రామానికి చెందిన బీఅర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు తిప్పారపు భాస్కర్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య శ్రీమన్నారాయణపురం లోని వారి ఇంటికి వెళ్లి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి బీఅర్ఎస్ పార్టీ తరపున 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ ప్రతి నిధులు, పార్టీ నేతలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు పలికిన ఉపాధ్యాయులు విద్యార్థులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నందు ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించి మొట్టమొదటిగా ప్రాథమిక పాఠశాలకు విచ్చేసి 14 సంవత్సరాలు ఈ పాఠశాలలో పనిచేసి ఎంతోమంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన గనగాని సత్తయ్య, జోరుక మల్లేశం, బొడిగ భిక్షంలకు ప్రాథమిక పాఠశాల కూరెళ్ళ ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాషభోయిన ఉప్పలయ్య , మాజీ విద్యా కమిటీ చైర్మన్ గడ్డం అశోక్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూరెళ్ళ ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ మరియు స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రమేష్ ఉపాధ్యాయులు మౌనిక, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**తరంగాలు/నల్గొండ ఆర్సి:** దాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని నూతన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె తన చాంబర్లో ధాన్యం సేకరణ పై అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,పౌరసరఫరాల శాఖ అది , కారులతో సమీక్షించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు, ఇతర అన్ని రకాల సామాగ్రిని సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ చెప్పారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయడమే కాకుండా,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని, ఐకెపి,పిఏసిఎస్ అన్ని ఏజెన్సీలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పారు. కొనుగోలు చేసిన దాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లో నమోదు చేయడం పూర్తి చేయాలని చెప్పారు.చెక్ పోస్ట్ ల వద్ద విధులకు నియమించబడిన సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం జిల్లాకు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.2023 -24 ఖరీఫ్ కష్టం మిల్లింగ్ రైస్, 2022-23 సిఎంఆర్ పై కలెక్టర్ సమీక్షించారు.జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ఉన్నారు.

## పభుత్వ వైఫల్యాలు పై తీవ్ర విమర్శలు..

**-ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి స్థానికంగా జరిగిన ప్రెస్ మీటులో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్ర విమర్శలు చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. హామీలను నెరవేర్చలేక కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది.జన్వాడ ఫామ్ హౌస్ లో జరిగినది రేవ్ పార్టీ కాదు, ఫ్యామిలీ పార్టీ.రాజధానిలో నిషేధ ఆజ్ఞలు అమలు చేస్తుండగా లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలమైంది.విద్యుత్ సంస్థలతో బీఆర్ఎస్ నాయకులు చర్చల వలన విద్యుత్ చార్జీల పెంపుపై వెనక్కి తగ్గారు.ఇది నైతికంగా బిఆర్ఎస్ విజయం, అధికార పార్టీకి చెంపపెట్టు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్కసారి కూడా విద్యుత్ చార్జీలు పెంచాలని ఆలోచన రాలేదు.రాష్ట్ర మంత్రుల మధ్య సమన్వయం లోపంతో పాలన మొండికేసింది. హైడ్రా అనేది అనాలోచితి చర్య. హైడ్రా పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇల్లు పడగొట్టడం, పెద్దోడికి నోటీసులు ఇవ్వడం వంటి చర్యలపై ఎంసీ కోటిరెడ్డి తీవ్రంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమానికి సరికొత్త అడ్డంకులు సృష్టిస్తున్నారని, ప్రభుత్వ విధానాలు ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన ఉప్పరపల్లి విద్యార్థి శ్రీజ



**తరంగాలు/చెన్నారావుపేట:** వరంగల్ ఉమ్మడి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ)అండర్ 14 ఖోఖో బాల బాలికల పోటీలలో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏడవ తరగతి విద్యార్థి గునిగంటి శ్రీజ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ,వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీలు వచ్చేనెల 2 ,3,4 తేదీలలో కామారెడ్డి జిల్లాలో జరుగుతాయని తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలలో కూడా శ్రీజ అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలని కోరారు.విద్యార్థి శ్రీజను,ఉప్పరపల్లి విద్యార్థులు క్రీడారంగంలో ముందంజలో ఉండడానికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న కృషిని హెచ్ ఎం జయ,ఉపాధ్యాయులు ఎస్ సునీత,రాగి శశిధర్,కె సంతోష్ కుమార్,పిన్నింటి బాలాజీ రావు,ఉదయ్ కుమార్,సిహెచ్ మాధవి,ఎల్ మొగిలి,జి సుందర్, కె.మాధవి,వర్దెల్లి సతీష్ కుమార్,రమాదేవి,హంస రామకృష్ణ,జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర అభినందించారు.

## లచ్చులు భౌతిక దేహానికి బక్కి అశోక్ నివాళి



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
నెక్కొండ మండలం సాయి రెడ్డి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సున్నాల శ్రీనివాస్ రాజు తండ్రి లచ్చులు అనారోగ్యంతో మృతి చెందాడు.మంగళవారం లచ్చులు భౌతికదేహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ పూలమాలవేసి నివాళులార్పించారు. అనంతరం భాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సారెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్చు నాయక్, మాజీ సర్పంచ్ ఓరుగంటి రాములు,నాయకులు పెండ్లి రవి,పొనుగోటి సురేష్, వెంకన్న, రవి,అశోక్,అంబదాస్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ హనుమంతరావుని కలిసి శాల్వతో సన్మానించిన ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్

**-ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన హనుమంతరావుకి పుష్పగుచ్ఛం ఇచ్చి శాల్వతో సన్మానించిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి.వారితోపాటు రుస్తాపూర్ మాజీ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, తిరుమలాపూర్ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, భువనగిరి నవభారత్ యూత్ ప్రెసిడెంట్ కరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 3న బీసీ గర్జన విజయవంతం చేయాలి.,.

**-విద్యుత్ బిసి ఉద్యోగులు సంఘం రాష్ట్ర నాయకులు మారం శ్రీనివాస్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ విద్యుత్ శాఖ డివిజన్ ఆఫీస్ ఆవరణలో బిసి గర్జన వాల్ పోస్టర్ విద్యుత్ బిసి ఉద్యోగులు ఆవిష్కరణ చేయడం జరిగినది.. విద్యుత్ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్ మాట్లాడుతూ నవంబర్ 3న మిర్యాలగూడ ఎన్ఎస్పీ గ్రౌండ్లో బీసీ గర్జన బహిరంగ సభకు ప్రత్యేక ఆహ్వానితులు గా విద్యుత్ బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడెపాక కుమారస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్ బీసీ గర్జనకు విచ్చేయుచున్నారు విద్యుత్ బిసి ఉద్యోగులు భారీ ఎత్తున తరలిరావాలని తెలియజేస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఎస్సీ ఎస్టీ సోదరులకు రిజర్వేషన్లు వారికున్న అన్ని సదుపాయాలు రాజ్యాంగ ప్రకారం కల్పిస్తున్నారో అదేవిధంగా బీసీ ఉద్యోగస్తులకు కల్పించాలని పత్రికా ద్వారా తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా బచ్చు రామచందర్, తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, విజయ శేఖర్, రాచకొండ వెంకన్న, సీతారాములు, సింగ్, హేమేందర్, కుమార్, కోటయ్య, ముత్యాలు, హరి, సైదులు, సైదా చారి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత లింగాల సుభాష్ చందర్ రెడ్డి సేవలు మర్చిపోలేనివి

**-సుభాష్ చందర్ రెడ్డి స్ఫూర్తితో పార్టీని మరింత బలపేతం చేస్తాం..**
**-మాజీ జెడ్పిటిసిలు లింగాల జగదీష్ చందర్ రెడ్డి**
**-గుడి వంశీధర్ రెడ్డి...**



**రఘునాథపల్లి/ తరంగాలు**
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత రైతు కిషన్ సేల్ కన్వీనర్ లింగాల సుభాష్ చందర్ రెడ్డి సేవలు మర్చిపోలేని ఆయన స్ఫూర్తితో పార్టీని మరింత బలపేతం చేస్తామని మాజీ జెడ్పిటిసిలు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం లింగాల సుభాష్ చంద్ర రెడ్డి దశదినకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల ప్రజలు పార్టీ కార్యకర్తలు ప్రముఖులు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం తేవడం లక్ష్యంగా పనిచేసిన వ్యక్తి సుభాష్ రెడ్డి అన్నారు. ఆయన చేసిన సేవలను పార్టీ కార్యకర్తలు నాయకులు స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని వారు కోరారు గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగి అంచలంచలుగా రాష్ట్రస్థాయిలో పేరుపొందిన లీడర్ లింగాలని అన్నారు ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వారి కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ పగుడిపాటి సుగుణాకర్ రాజు, సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి నేత సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపోలు రామ్మూర్తి గౌట్టం భాస్కర్ రెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరు శివ కుమార్ దిలీప్ రెడ్డి విజయ్ కుమార్ క్రాంతి కుమార్ మినుముల యాదవ రెడ్డి లింగాజీ కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య పార్టీ మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ మార్కెట్ డైరెక్టర్ రమేష్ పటేల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు...

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో గర్వకారణం

**-ఉపాధ్యాయ వృత్తి ఎంతో గర్వకారణం**
**-పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు ఫణి కుమార్...**



**తరంగాలు /నల్గొండ ఆర్సి:**
ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని,ఉపాధ్యాయ వృత్తి చేపట్టడం ఎంతో గర్వకారణమని పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు ఫణి కుమార్ అన్నారు.తిప్పర్తి మండలంలోని రాజుపేట ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ పొందుతున్న నూనె వెంకటేశ్వర్లు సన్మాన సభలో మంగళవారం పాల్గొని మాట్లాడుతూ దేశ అభ్యున్నతికి కావలసిన డాక్టర్లను,ఇంజనీర్లను, మేధావులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని అన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి 61 సంవత్సరాలకు పదవి విరమణ చేయడం సహజమని,అలాగే నూనె వెంకటేశ్వర్లు 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ క్రమశిక్షణకు మారుపేరుగా నిబద్ధతగల ఉపాధ్యాయులుగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు.పదవి విరమణ అనంతరం వారి కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో.. ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా నూనె వెంకటేశ్వర్లు కు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీల, ఉపాధ్యాయ బృందం శాలువా కప్పి,మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు.అదేవిధంగా పి ఆర్ టి యు జిల్లా మండల నాయకులు,మండల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, వెంకటేశ్వర్లు బంధువులు ఆత్మీయులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో పి ఆర్ టి యు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు సుంకరి బిక్షం గౌడ్, పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జాన్ రెడ్డి, టిటియు జిల్లా అధ్యక్షుడు ఎండి అలీమ్ ప్రధాన కార్యదర్శి అన్సారి, పిఆర్టియు మండల అధ్యక్షుడు నామిరెడ్డి మహేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గుర్రం రవి, తిరుమలరెడ్డి, మామిడాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నలపరాజు యాదగిరి, పి ఆర్ టి నాయకులు చల్లా శ్రీధర్ సదానందం చుక్కల బ్రాహ్మణ చారి మోర మంగ కూరెళ్ల పద్మాచారి గంగిశెట్టి సురేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,బంధువులు తదితరులు పాల్గొన్నారు.


## బాణసంచా దుకాణదారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**-జనగామ రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏడవెల్లి శ్రీనివాస్ రెడ్డి....**




**రఘునాథపల్లి. (తరంగాలు)**
రానున్న దీపావళి సందర్భంగా బాణసంచా దుకాణదారులు తప్పనిసరిగా సంబంధిత ప్రభుత్వ శాఖల అనుమతులు తీసుకోవాలని జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏడవెల్లి శ్రీనివాస్ రెడ్డి కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో దీపావళి పార్వదిన్నని పురస్కరించుకొని కుటుంబ సభ్యులతో పండుగను ప్రశాంతంగా జరుపుకునేందుకు పిల్లలకు తల్లిదండ్రులు సూచనలు ఇవ్వాలన్నారు.జనగామ రూరల్ సర్కిల్ పరిధిలోని రఘునాథపల్లి, లింగాల ఘనపూర్, చిల్పూర్ మండలాలలో దీపావళి సందర్భంగా చట్టానికి వ్యతిరేకంగా ఎవరైనా అనుమతి లేకుండా బాణసంచా ఇళ్లల్లో షాపులలో జన సముదాయాల మధ్య గోదాములలో నిల్వ చేసిన లేదా లైసెన్స్ లేకుండా అనధికార విక్రయాలు జరిపిన, అదే విధంగా బాణసంచా విక్రయించే దుకాణదారులు పోలీసుల సూచనలు,నియమ నిబంధనలను పాటించకపోయినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని,లైసెన్స్ కలిగిన వారు దీపావళి సామాగ్రి ఉన్న ప్రదేశాలలో ఫైర్ సేఫ్టీ కచ్చితంగా పాటించాలని, చట్టాన్ని ఉల్లంఘించిన అటువంటి వారిపై చట్టపరంగా వరంగల్ పోలీస్ కమిషనర్ జనగామ డీసీపీ ఆదేశాలతో కఠిన చర్యలు తీసుకుంటామని జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు.

## విద్యుత్ షాక్ కు గురై యువకుడు మృతి



**తరంగాలు:వరంగల్ ప్రతినిధి:**
14 డివిజన్ సుందరయ్య నగర్ లో 23 సంవత్సరాలు నవ యువకుడు కరెంట్ షాక్ కు గురై మరణించాడు. వివరాల్లోకి వెళ్తే సుందరయ్య నగర్ గ్రామం నివాసి పాండవుల రాకేష్ వృత్తి ఎలక్ట్రిషన్ వర్క్ చిన్నతనంలోనే తండ్రిని పోగొట్టుకొని అటు చదువుకుంటూ అప్పుడప్పుడు కరెంటు పనికి వెళ్లేవాడు.అల్లారు ముద్దుగా పెరగవలసిన కొడుకు కాయ కష్టం తెలియని వయసులో కుటుంబ పోషణ కొరకు బరువు బాధ్యతలు మోస్తూ తల్లిని తన చెల్లెలను పోషించుట తన బాధ్యత అనుకొని తన చదువును పక్కనపెట్టి ఎలక్ట్రిషన్ వర్కర్ గా కుటుంబానికి తానే తల్లి తండ్రి కుటుంబానికి పెద్దయి కుటుంబ భారం మోస్తున్న అలుపెరుగని పాండవుల రాకేష్ యధావిధిగా ఆదివారం ఎలక్ట్రిషన్ వర్క్ కు ఎలక్ట్రిషన్ కాంట్రాక్టర్ వద్దకు పనికి వెళ్లాడు.వర్క్ ముగించుకొని సాయంత్రం ఇంటికి వచ్చే సమయంలో మరొకసారి కరెంటు చెక్ చేయడానికి వెళ్ళిన రాకేష్ మృత్యు రూపంలో క పాండవుల రాకేష్ ను కబలించింది.ఒక కుటుంబం అన్యాయానికి గురికావడానికి కారణం ఎలక్ట్రిషన్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఇంత ఘోరం జరిగింది.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యుల కన్నీటి ఆర్తనాధాలు చిన్న వయసులోనే నిండు నూరేళ్లు నిండాయి చేతికి వచ్చిన కొడుకు కానరాని లోకాలకు వెళ్లాడు.గుండెలు బాదుకుంటూ వారు ఏడుస్తుంటే గ్రామస్తులందరూ కన్నీటి బాధతో చెలించిపోయారు.

# మూసి ప్రాంతాన్ని స్పెషల్ జోన్ గా గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించాలి

**-జహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్**




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
మూసి ప్రాంతాన్ని ప్రత్యేక జోన్ గా గుర్తించి నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ డిమాండ్ చేశారు.మంగళవారం సిపిఎం మండల ఎనిమిదవ మహాసభ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్యకూర శ్రీనివాస్ ల అధ్యక్షతన జరిగింది.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి,జహంగీర్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూసి జల కాలుష్యాన్ని అరికట్టేందుకు ఎన్ని ఎస్టీపీలు పెడతారో ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వం మూసి పట్ల మూసి ప్రాంత ప్రజల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న మూసి ప్రాంతాన్ని స్పెషల్ జోన్ గా గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించి ఈ ప్రాంత ప్రజలకు మూసి జల కాలుష్యం నుండి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు మూసి విషయంలో ప్రభుత్వం వెంటనే అఖిలపక్షాన్ని పిలవాలని మూసిలో కలుస్తాం చేస్తున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా బస్వాపూర్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని సిపిఎం అనేక పోరాటాలు నిర్వహించిందని బస్వాపురం ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేస్తారు అనేది ప్రభుత్వం దగ్గర స్పష్టత ఉందా అని ప్రశ్నించారు బస్వాపూర్ ప్రాజెక్టు పనుల పూర్తి కోసం సిపిఎం ఒక్కరోజు దీక్ష చేపట్టబోతుందని తెలిపారు.ఈ మహాసభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు మండల కార్యదర్శి సిర్పంగి స్వామి పిఎన్ఎమ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ ఈర్లపల్లి ముత్యాలు పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,చీర్క శ్రీశైలం రెడ్డి మెరుగు వెంకటేశం,కూర శ్రీనివాస్,కలుకూరి రామచందర్ మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి కందడి సత్తిరెడ్డి,గాజుల ఆంజనేయులు,మొగిలిపాక గోపాల్,కొండే కిష్టయ్య, ఏలే కృష్ణ, కలుకూరి ముత్యాలు,కవిడే సురేష్,దబ్బగ్గ చంద్రమౌళి దుబ్బ లింగం, భీమనబోయిన జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మద్దెల భవానికి ఉస్మానియాలో ఘన సన్మానం



**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్**
మంచిర్యాల జిల్లా కి చెందిన పిఓడబ్ల్యు మహిళా నాయకురాలు మద్దెల భవాని కి బహుజన సాహిత్య అకాడమీ వారు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేషనల్ హ్యూమన్ లీడర్షిప్ అవార్డును అందజేశారు. తదనంతరం ఉస్మానియా యూనివర్సిటీలో పలు విద్యార్థి సంఘ నేతలు మద్దెల భవాని ఘనంగా సన్మానించారు. తమ యొక్క జీవిత ఉద్యమాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు బద్రి అన్న,డిబిఎస్ ఏ స్టేట్ కోఆర్డినేటర్ జంగిలి దర్శన్,డిబిఎస్ ఏ ప్రశాంత్ చిన్న, ఎస్ ఎస్ ఫ్ స్టేట్ సెక్రటరీ బాన్సవాడ వేదాంత్ మోర్య, ఎమ్మార్పీఎస్ మహిళ నాయకురాలు మిట్టపల్లి రాధిక, ప్రదీప్ మాసాని, సాయికుమార్ చెన్నూరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బైకు అదుపుతప్పి చెట్టుకు గుద్దుకొని యువకుడు మృతి




**తరంగాలు/సంగెం**
రోడ్డుకు అడ్డంగా వస్తున్న కుక్కను తప్పించబోయి బైక్ అదుపుతప్పి చెట్టు గుద్దుకొని వ్యక్తి తలకు తీవ్రంగా గాయాలతో చికిత్స పొందుతూ మూడు రోజుల తర్వాత యువకుడు మృతి చెందిన సంఘటన సంగెం మండలంలోని రైతు వేదిక పరిధిలోని చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని ఆశాల పల్లి గ్రామానికి చెందిన జనగం ప్రభాస్ వయసు 21 సంవత్సరాలు, తన ఫ్రెండ్ అల్లం నూర్ దాస్ తో కలసి ఎల్గుర్ రంగంపేటలోని వారి అక్కయ్య ఇంటికి వెళ్లి సుమారు నాలుగు గంటల కు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరగడంతో 108 అంబులెన్సులో ఎంజిఎం ఆస్పత్రికి తీసుకెళ్లారని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదం జరిగి మూడవరోజు మంగళవారం మరణించగ వారి కుటుంబం తీవ్రంగా శోకంలోఉండగా ఆ ఊర్లో విషాదఛాయలు అమ్ముకున్నాయి.

## ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**రఘునాథపల్లి / తరంగాలు**
రైతుల తాము పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం అందించే సరైన మద్దతు ధర పొందాలని ఐకెపి సీసీ సంపత్, ఏపిఎం సారయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కోడూరు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ రైతులు వడ్ల లోని తేమశాతం 17% కన్నా ఎక్కువ రాకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే వడ్లు అమ్ముకోవాలని అలాగే ఈ వానాకాలం సీజన్ నుండి రైతులు పండించే సన్నా వడ్లకు 500 రూపాయలు బోనస్ ప్రతి క్వింటాలకు అందిస్తుందని వడ్లు విక్రయించిన మూడు రోజుల్లోనే రైతు తమ బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఏ,లావణ్య మహిళా సంఘం సభ్యులు కందాల అండాలు సట్ల యాకమ్మ రేణుక గ్రామ నాయకులు గొరిగే భాస్కర్ జోగు గట్టయ్య పూజారి మదన్ మోహన్ సానిక చంద్రయ్య శాగంటి అంజయ్య శాగంటి సోమయ్య వెంకన్న రాములు రైతులు తదితరులు పాల్గొన్నారు..

## బి.సి సమస్యలపై ఒక్క రోజు నిరసన దీక్ష



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల జనగణనపై స్పష్టత కోరుతూ,బహుజన వర్గాలకు తీవ్ర నష్టం చేస్తున్న ఇడబ్లుఎస్ రద్దు,జి ఓ 29 రద్దు కోరుతూ నేడు (బుధవారం) హన్మకొండ జిల్లా కేంద్రం జయశంకర్ పార్కు,ధర్నా చౌక్ వద్ద ఒక్క రోజు నిరసన దీక్షకు బహుజన సంఘాలు,కుల సంఘాలు,అగ్రవర్ణ పేదలు, ప్రగతిశీలవాధులు మేధావులు, విద్యార్థులు,మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్,తెలంగాణ పూలే యువజన సంఘాల కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. తెలాంగాణ ప్రభుత్వ ఆదేశాలమేరకు బి.సి కమిషన్ చేపడుతున్న సమగ్ర కుల జనగణన, స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బహిరంగ విచారణను స్వాగతిస్తూనే,సరైన విధివిధానాలు ప్రకటించి బహిరంగ విచారణ చేపట్టాలని బి.సి సమాజం డిమాండ్ చేస్తుందని,సమగ్ర కుల జనగణనపై స్పష్టమైన విధివిధానాలతో బహిరంగ విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. బహుజన వర్గాలకు తీవ్ర నష్టం చేసే జి ఓ నెం 29 తెలంగాణ ప్రభుత్వం రద్దు చేయాలని, దేశ వ్యాప్తంగా బహుజన వర్గాలకు తీవ్ర నష్టం చేస్తున్న ఇడబ్లుఎస్ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## పెద్దమ్మతల్లి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ముదిరాజ్ మహా సభ నాయకులు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
వరంగల్ నగరంలోని ఇండస్ట్రియల్ ప్రాంతం ములుగు రోడ్డు వద్ద తవ్వకాల్లో వెలిసిన పెద్దమ్మతల్లి విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్,పులి రజినీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ నగరంలో పెద్దమ్మ తల్లి విగ్రహం వెలవడం సంతోషదాయకమని,ముదిరాజుల కుల దైవం దర్శనమీయడం యావత్ తెలంగాణ ముదిరాజ్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ ప్రాంతంలో పెద్దమ్మ తల్లి గుడి నిర్మించాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వ భూమిలో వెలిసిన అమ్మవారికి ఆ ప్రాంతంలోనే గుడి నిర్మించాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నారని,వరంగల్ జిల్లా మంత్రులు,ఎమ్మెల్యేలు స్పందించి గుడి నిర్మాణం కి సహకరించాలని ఆ ప్రాంతంలోనే పెద్ద గుడి నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు,అంతేకాకుండా దాదాపు 1000 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో గుడి ఉండేదని ఆనాటి పూర్వికులు చెబుతూ ఉండేవారని, పెద్దమ్మ గడ్డ ప్రాంతంలో ఆనాడే పెద్దమ్మ తల్లి కి శ్రావణ మాసంలో పూజలు నిర్వహించే వారని,ఈ ప్రాంతంలో గుడి నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు చోపరి సోమయ్య,కోరబోయిన రవి, భయ్యా శోభన్,పులి మధుసూదన్,రాజేష్,వేణు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రభంజనం



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
కిషన్ పుర లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ ఒలంపియాడ్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించారని ప్రిన్సిపల్ సీమ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను అభినందించారు. మ్యాథ్స్ అసెస్మెంట్ టెస్ట్ లో 28 మంది ఫిజిక్స్ అసెస్మెంట్ టెస్ట్ లో 37 మంది కెమిస్ట్రీ అసెస్మెంట్ టెస్ట్ లో51 మంది విద్యార్థులు మొత్తం 116మంది సెకండ్ లెవెల్ కు అర్హత సాధించినట్లు తెలిపారు.శ్రీ చైతన్య పాఠశాల జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసే కరిక్యులం అందిస్తున్నట్టు తెలిపారుఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్ అకాడమిక్ డైరెక్టర్ శ్రీవిద్య డిజిఎం చేతన్ ఏజీఎం రాజేశ్వర్రెడ్డి కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు ప్రిన్సిపల్ సీమ సి బ్యాచ్ ఇంచార్జ్ చంద్రకాంత్ అకాడమిక్ డీన్ ప్రవీణ్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కీర్తి పురస్కారం 2024 అవార్డు అందుకున్న బరిగెల వెంకన్న

**-వెంకన్న ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు**



**తరంగాలు/పర్వతగిరి:**
జేబి కల్చరల్ ఆర్ట్ సొసైటీ, వరంగల్ వారి ఆధ్వర్యంలో 25వ వార్షికోత్సవం సందర్భంగా కీర్తి పురస్కారం 2024 అవార్డు అందుకున్న విజయ వెంకటేశ్వర్లు ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మేడిశెట్టి రాములు, గోనే సంపత్, కంటే ఏకాంతం,చౌటపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా డెయిరీ లోగోను ఆవిష్కరణ

**-ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
మధిర నియోజకవర్గం మధిర పట్టణంలో లక్కిరెడ్డి గార్డెన్ లో ఇందిరా మహిళా డెయిరీ లోగోను ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు సంస్థల కలెక్టర్ పి.శ్రీజ పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని కొనసాగించాలి.





**-వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య...**

**తరంగాలు /స్టేషన్ ఘనపూర్ ఆర్సీ :** క్రీడలు జాతీయ సమైక్యత భావాన్ని పెంచుతాయని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తా యని, విద్యార్థులు క్రీడా స్ఫూర్తి ని పెంపొందించుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం స్టేషన్ ఘనపూర్ మండలం, కరుణాపురంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాటశాలలో నిర్వహించిన జిల్లా స్పోర్ట్స్ మీట్ - 2024 ముగింపు వేడుకలకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోందని అన్నారు. రాష్ట్రంలో అత్యున్నత ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలను చేపడుతుందని పేర్కొన్నారు. మన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేకత చొరవతో స్టేషన్ ఘనపూర్ లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను త్వరలో నిర్మించుకోబోతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల పట్ల ప్రత్యేక శ్రద్ధతో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని, క్రీడాకారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. క్రీడలతో శారీరదారుఢ్యం, జ్ఞానం పెరుగుతుందని, క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుని క్రీడల్లో మెళకువలను నేర్చుకుని ముందుకువెళ్లాలన్నారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి గెలుపునకు నాంది అవుతుందని సూచించారు. సమాజం మీకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రతి ఒక్కరు సమాజానికి తిరిగి చెల్లించాల్సిన బాధ్యత ఉంటుందని అన్నారు. సమాజ నిర్మాణంలో భాగమైన విద్యార్థులు ఇప్పటి నుండే మహిళల పట్ల గౌరవాన్ని కలిగి ఉండాలని అన్నారు. అనంతరం క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్ లను విధ్యర్థులకు అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్, ఆర్ సి ఓ రాజ్ కుమార్, మరియు మనోహర్ రెడ్డి, ఇతర కళాశాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మాదిరి వరంగల్ ప్రజల జోలికి వస్తే ఊరుకోబోం

**-పేద ప్రజల తరపున పోరాడుతాం**
**-విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపడాన్ని ఒప్పుకోం**
**-విద్యుత్ చార్జీలు పెంచకుండా పోరాడిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే**
**-సంబరాలను అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే**
**-బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుంది**
**-సంక్షేమం, అభివృద్ధి చాతకాకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు**
**-మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**







**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** నక్కలగుట్టలోని టీ ఎస్ ఎన్ పీ డీ సీ ఎల్ కార్యాలయం వద్ద విద్యుత్ చార్జీల పెంపుదల ఆలోచన ప్రతిపాదనల తిరస్కరణ సందర్భంగా బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచిన బీఆర్ఎస్ శ్రేణులు పేదల తరపున బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని, విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపడాన్ని ఒప్పుకోబోమని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.విద్యుత్ చార్జీల పెంపుదల ఆలోచన ప్రతిపాదనల తిరస్కరణ సందర్భంగా మంగళవారం సాయంత్రం రోజున నక్కలగుట్టలోని టీ ఎస్ ఎన్ పీ డీ సీ ఎల్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేశారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ...విద్యుత్ చార్జీలు పెంచకుండా పోరాడిన ఘనత బీఆర్ఎస్ పార్టీ,మా నాయకుడు కేటీఆర్ ది అని,శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి లదని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుంది.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 18,500 కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపాలని చూసిందని అన్నారు.కేసీఆర్ పది సంవత్సరాల్లో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచలేదని తెలిపారు.విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా పబ్లిక్ హియరింగ్ లో పాల్గొని ఈ ఆర్ సి ని కేటీఆర్ విద్యుత్ బిల్లుల పెంచకుండా ఒప్పించారని అన్నారు.మొత్తం ఉమ్మడి రాష్ట్ర చరిత్ర నుంచి మొదలుకొని ఇప్పటిదాకా ప్రధాన ప్రతిపక్షం వాదనలోని సహేతుకతను, న్యాయాన్ని విని సంపూర్ణంగా చార్జీల పెంపు ప్రతిపాదనలను ఈ ఆర్ సి తిరస్కరించడం ఇదే మొదటిసారి ఆ ఘనత కేటీఆర్ కే దక్కుతుందని అన్నారు.ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను బలంగా వినిపిస్తామని తెలిపారు. సంక్షేమం,అభివృద్ధి చాతకాకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు.హైదరాబాద్ మాదిరి వరంగల్ ప్రజల జోలికి వస్తే ఊరుకోబోమని,పేద ప్రజల తరపున పోరాడుతాం అన్నారు.ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్లు సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు బోయినపల్లి రంజిత్ రావు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు సారంగపాణి, బాబురావు, లక్ష్మీనారాయణ, వేణు, నాయకులు పులి రజినీకాంత్, సుంచు కృష్ణ, నయీమొద్దీన్, ఖుద్దూస్, విద్యార్థి నాయకులు రాకేష్ యాదవ్, శ్రీకాంత్ చారి,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**-సంబరాలను అడ్డుకున్న పోలీసులు - ఉద్రిక్తత**

విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామా రావు పిలుపు మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో సంబరాల కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పార్టీ కార్యాలయం నుంచి బైక్‌పై నక్కలగుట్టలోని టీ ఎస్ ఎన్ పీ డీ సీ ఎల్ కార్యాలయం వద్ద చేరుకున్నారు. ఈ క్రమంలో అప్పటికే అక్కడకి చేరుకున్న సుబేదారి,హనుమకొండ పోలీస్ స్టేషన్ సీఐలు, ఇతర పోలీసు సిబ్బంది కార్యాలయ గేట్లను మూసి వేశారు. అయితే బీఆర్ఎస్ శ్రేణులు కార్యాలయం ఎదుట బాణసంచా కాల్చేప్రయత్నం చేశారు. పోలీసు సిబ్బంది బీఆర్ఎస్ శ్రేణుల చేతుల్లో ఉన్న టపాసులను సైతం లాక్కునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే తోపులాట జరిగింది. బీఆర్ఎస్ శ్రేణులపై పోలీసులు దౌర్జన్యానికి దిగారు. పలువురిని తోసేశారు. దీంతో దాస్యం వినయ్ భాస్కర్ తెలంగాణలో నిరసన తెలపడంపై నిర్బంధం కొనసాగుతున్న వేళ కనీసం సంబరాలను సైతం చేసుకోనియకపోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని విమర్శించారు.ఈ నిరంకుశ, నియంతృత్వ ప్రభుత్వపు పోకడలకు ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని అన్నారు. గతంలో సైతం దాస్యం వినయ్ భాస్కర్ చేపట్టిన పలు కార్యక్రమాలను పోలీసులు అడ్డుకోవాలని చూడడం గమనార్హం.

# నవంబర్ 2న జరిగే బీసీ కమీషన్ పర్యటనలో బీసీలంతా పాల్గొనండి

**-బీసీ కులగణనపై మీ అభిప్రాయలు తెలపండి.**
**-వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు.**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** నవంబర్ 2న హన్మకొండ కలెక్టరేట్ భవనంలో జరిగే బీసీ కమీషన్ పర్యటనను వరంగల్ ఉమ్మడి జిల్లాలోని బీసీ లంతా పాల్గోని తమ అభిప్రాయాలు కమీషన్ కు తెలపాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. క్షేత్ర స్థాయిలో బీసీల విద్యా,ఉద్యోగ, రాజకీయ, సామాజిక స్థితిగతులను రాజకీయ పార్టీలకతీతంగా వివిధ బీసీ కులలు, బీసీ సంఘాలు బీసీ డిమాండ్లను వినతి పత్రాల ద్వారా కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.రాష్ట్రంలో ప్రస్తుతం బీసీ కమిషన్ చేసే పర్యటన అత్యంత కీలకమైనందున ఈ పర్యటనలో బీసీ మేధావులు, బీసీ ఉద్యోగస్థులు, బీసీ విద్యార్థులు, బీసీ యువత, బీసీ మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గోని ఈ పర్యటనను విజయవంతం చెయ్యాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ



**తరంగాలు/నల్గొండ ఆర్సి:** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జనవరి 1 ,2025 తేది ఆధారంగా వార్షిక ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు, ఈ ఆర్ ఓ, ఏఈఆర్ ఓ కార్యాలయాలు, అన్ని పోలింగ్ కేంద్రాలలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని తెలిపారు.ఈ జాబితాపై ఈనెల 29 నుండి వచ్చే నెల 28 వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని వెల్లడించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పై నవంబర్ 9 ,10 తేదీలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఆ రోజు బిఎల్ ఓలు వారి వారి పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉండి కొత్త ఓటరు నమోదు,ఓటరు జాబితాలో తొలగింపులు, తప్పొప్పులను సవరించేందుకు అవసరమైన ఫారాలను స్వీకరిస్తారని తెలిపారు.ఓటరు జాబితా పై వచ్చిన అభ్యంతరాలను డిసెంబర్ 24 లోగా పరిష్కరించడం జరుగుతుందని,తుది ఓటరు జాబితాను జనవరి 6, 2025 న ప్రచురించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు.ముసాయిదా ఓటరు జాబితా వివరాలను జిల్లా కలెక్టర్ వెల్లడిస్తూ జిల్లాలో 1812 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ,740 971 మంది పురుష ఓటర్లు ,7,61105 మహిళ ఓటర్లు ,127 మంది ట్రాన్స్ జెండర్ ఓటర్లు, మొత్తం 1502203 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. 551 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని వెల్లడించారు.18 సంవత్సరాలు పూర్తయి అర్హత ఉన్న వారు నూతన ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఫారం -6 లో, నమోదు చేసుకోవచ్చుని,చనిపోయిన వారు,శాశ్వతంగా వలస వెళ్లినవారి పేర్లను జాబితా నుండి తొలగించేందుకు ఫారం- 7 లో దరఖాస్తు చేసుకోవాలని, జాబితాలో తప్పులను సరిచేసుకునేందుకు ఫారం -8 లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె స్పష్టం చేశారు.

# భద్రాద్రి ధర్మల్ పవర్ ప్లాంట్ లో నిఘా అవగాహన వారోత్సవాలు



**పినపాక /తరంగాలు** మణుగూరు పినపాక మండలాల సరిహద్దులలో ఉన్న బిటిపిఎస్ లో ఈ నెల 28 నుండి నవంబర్ 3 వరకు నిఘా అవగాహన వారోత్సవాలు నిర్వహించటం జరుగుతుంది.. వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించిన భద్రాద్రి పవర్ ప్లాంట్ సి.ఈ బిచ్చన్న ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా బిచ్చన్న మాట్లాడుతూ నేటి సమాజం లో కుల వ్యవస్థ నిర్మూలన జరగాలని దీనిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని అన్నారు.. అలాగే మన చుట్టుపక్కల జరుగుతున్న అన్ని విషయాలు క్షుణ్ణంగా పరిశీలించాలని , అది మన సామాజిక బాధ్యత అని అన్నారు.. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ డిఎస్పీ నరేష్ ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతి సివిల్ ఎస్ ఈ రమణ మూర్తి స్టేజ్ టు ఎస్ ఈ రమేష్ అడ్మిన్ ఎస్ ఈ పార్వతి , స్టేజ్ వన్ ఎస్ ఈ శ్రీనివాసరావు సేఫ్టీ డి ఈ ఆనంద్ ప్రసాద్ అడ్మిన్ డి ఈ మురళీకృష్ణ , అకౌంట్స్ సిబ్బంది, ఎస్పీఎఫ్ సిబ్బంది, ఓ&ఎం సిబ్బంది, సేఫ్టీ సిబ్బంది పాల్గొన్నారు


# జియో పెట్రోల్ బంక్ సేవలను సద్వినియోగం చేసుకోండి

**రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :** జియో సంస్థ తమ నిర్వహణలో ఉన్న పెట్రోల్ బంక్ లలో 1 లీటర్ పెట్రోల్ కు 3 రూపాయలు తగ్గించి విక్రయిస్తున్నారని,వారి సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్,రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాత పాల్వంచ లోని జియో బి పి మొబైలిటీ లో మంగళవారం నుండి నవంబర్ 19 తేదీ వరకు పెట్రోల్ ధర ను లీటర్ కు 3 రూపాయలు తగ్గించునున్నది.ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ రాయితీ ఉండనున్నది.మొదటి రోజు తగ్గింపు ధరల విక్రయాన్ని కొత్వాల ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జియో చేపట్టిన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జియో పెట్రోల్ బంక్ మేనేజర్ సంజీవ రెడ్డి,మాజీ జడ్పిటిసి లు యర్రంశెట్టి ముత్తయ్య,బరపటి వాసుదేవరావు,కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, వై. వెంకటేశ్వరరావు,ఉండేటి శాంతి వర్ధన్,అజిత్,పెట్రోల్ బంక్ సిబ్బంది నాగరాజు,కిరణ్ కుమార్,గోపాల స్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలి






**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**-నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ**

**-సర్వే నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను కలెక్టర్లు పకడ్బందీగా పూర్తి చేయాలి**

**-సర్వే షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి**

**-సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**తరంగాలు/భద్రాద్రి ప్రతినిధి/**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్షించారు.ఈ సమావేశంలో ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మరియు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన పాల్గొన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ,ఆర్థిక ,విద్య ,ఉపాధి, రాజకీయ, కుల సర్వే ) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు.ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, ఎస్సీ ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు.ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్లాన్ తయారు కావాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామం మండల జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని, సి.ఆర్.పీ, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చని అన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10% ఇండ్లను ర్యాండం గా ఎంచుకొని డేటా వివరాలు తనకి చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు.సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు.సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా విరుద్ధంగా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు.ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారం లోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే పూర్వకతిని జిల్లా వారీగా ఏరోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు.సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని, ఏ ఇండ్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టీకర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని, వీరికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని, ప్రజల వివరాలకు గోపిక పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సీఎస్ సూచించారు.సిద్దిపేట నుంచి పాల్గొన్న రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సర్వే నిర్వహణ పై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి, క్యాబినెట్ లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలని అన్నారు. సర్వే ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. సూపర్వైజర్ లు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. సీఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పని చేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని, దేశానికే రోల్ మోడల్ విధంగా మన పని తీరు ఉండాలని అన్నారు.నల్గొండ నుంచి పాల్గొన్న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సర్వే పూర్తి చేసిన ఇంటికీ స్టిక్కర్ అంటించాలని అన్నారు. నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, నవంబర్ నెల చివరి వరకు ప్రతి ఇంటి సర్వే పూర్తిచేసే వివరాలు ఆన్ లైన్ లో పక్కాగా నమోదు చేయాలని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూలి, ఎన్యుమరేటర్ లతో ఇంటింటి సర్వే నిర్వహించడం ఎంత ముఖ్యమో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ వివరాలను తప్పులు లేకుండా ఎంట్రీ చేయడం అంతే ముఖ్యమని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షిస్తూ జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు.జిల్లాలో వచ్చే దాన్యం దిగుబడి, అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ఇంటర్మీడియట్ గోడౌన్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు.మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పర్యవేక్షించాలని అన్నారు. అదేవిధంగా సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకం చేపట్టాలన్నారు. రేపు ఉదయం 9 గంటలకు తాసిల్దార్లు, ఎన్యుమురే టర్లు, ఎంపీడీవోలకు మరియు సర్వే సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. సర్వే సిబ్బందికి అవసరమైన శిక్షణ సామాగ్రి పాటు చేయాలని అధికారులు ఆదేశించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చంద్రశేఖర్, సిపిఓ సంజీవరావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మరియు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి యూనిట్ల పరిశీలనలో స్టేట్ మిషన్ కోఆర్డినేటర్ ప్రసన్న కుమార్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ మహిళల సాధికారతకై తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన యూనిట్లను మంగళవారం రోజు స్టేట్ మిషన్ కోఆర్డినేటర్ ప్రసన్న కుమార్ పరిశీలించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన స్టిచ్చింగ్ యూనిట్స్, బోటేక్ షాపులు, ఇతర మహిళా శక్తి యూనిట్లను పరిశీలించిన ప్రసన్న కుమార్, ఈ యూనిట్ల నిర్వహణ మరియు వ్యాపార సంబంధిత విషయాలపై మహిళలతో చర్చించారు.ఈ సందర్భంగా, డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్, టిఎంసి బక్కయ్య, కమిటీ ఆర్గనైజర్ వెంకటేశ్వర్లు, టాటా ఏంటి ఆపరేటర్ సతీష్ కుమార్ సహకారంతో యూనిట్లలో జరుగుతున్న కార్యకలాపాలను విపులంగా పరిశీలించారు. ఈ యూనిట్లు మహిళలకు ఆర్థిక స్వావలంబనకు దోహదం చేయడం, స్వయం ఉపాధికి అవకాశాలు కల్పించడం తదితర అంశాలపై ప్రసన్న కుమార్ సంతృప్తిని వ్యక్తం చేశారు.

## త్రాగునీటి పైప్ లైన్ పునరుద్ధరణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం మధిర :**



వరదల కారణంగా దెబ్బతిన్న కట్టలేరు మిషన్ భగీరథ పైప్ లైన్ పునరుద్ధరణ పనులు చేపట్టి, త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయంలో త్రాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ...కట్టలేరు మిషన్ భగీరథ పైప్ లైన్ వరదల కారణంగా దెబ్బతిన్న నేపథ్యంలో 31 గ్రామాలకు ప్రస్తుతం స్థానిక వనరుల నుంచి త్రాగునీరు అందుతుందని,వీరికి త్వరలోనే శుద్ధి చేసిన జలాలను సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కట్టలేరు మిషన్ భగీరథ పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తయ్యే విధంగా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ కు ఉప ముఖ్యమంత్రి సూచించారు.సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...కట్టలేరు మిషన్ భగీరథ పైప్ లైన్ దగ్గర నీరు క్లియర్ కాగానే పునరుద్ధరణ పనులు రింగ్ బండ్ వేసి చేపట్టేందుకు ప్రణాళికలు తయారు చేశామని తెలిపారు.ప్రస్తుతం కట్టలేరు మిషన్ భగీరథ పైప్ లైన్ పరిధిలోని 31 గ్రామాలకు స్థానిక వనరుల నుంచి నీటి సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ సదా శివకుమార్,మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ వాణిశ్రీ,డీఈ వెంకటేశ్వర్లు శ్రీనివాస్,అసిస్టెంట్ ఇంజనీర్లు మణిశంకర్, మురళి,తదితరులు పాల్గొన్నారు.

## మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన అనిగండ్లపాడు గ్రామస్తులు



**తరంగాలు/ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**

పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామానికి చెందిన గ్రామస్తులు మండల తాసిల్దార్ కు పెనుగంచిప్రోలు ఇసుక రీచ్ 2 ను అనిగండ్లపాడు గ్రామ సరిహద్దు నుంచి తరలించవలసిందిగా వినతి పత్రం సమర్పించడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనిగండ్లపాడు సమీపంలో పెనుగంచిప్రోలు గ్రామ రెవెన్యూ పరిధిలో ఇసుక రిచ్ ఏర్పాటు చేయటం వలన అనిగండ్లపాడు రైతులు పంట పొలాలు దెబ్బ తింటాయని, ఎగువ నుండి మున్నేరుకు వచ్చు వరదలు ఇసుక డంపింగ్ యార్డ్ పెట్టి తరలించటం వలన పంట పొలాలు పూర్తిగా కొట్టుకుపోయి రైతులు నష్టపోతున్నారని,మైనింగ్ ,రెవెన్యూ, జియాలజిస్టులు గ్రామంలోని రైతులకు విషయము తెలియపరచకుండా ఇసుక డంపింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారని,లిఇసుక డంపింగ్ విధానంలో మనుషులతో కాకుండా ప్రోక్లైన్ తో ఇసుకను లోడింగ్ చేయించడం వలన పరిసర ప్రాంతంలోని పంట పొలాలు కోతకు గురై రైతులు పంట నష్టపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఇసుక తరలించడంలో కొంతమంది టిప్పర్లు వినియోగించడం వల్ల పక్క రాష్ట్రాలకు ఇసుక తరలింపు జరుగుతుందని, మునియేరు ప్రాంతంలో సుమారు 15 వేల మంది జనాభాకు మంచినీటి సరఫరా జరుగుతున్నదని ఇసుక డంపింగ్ వలన నీటి ఎద్దడికి గురై గ్రామాలలో మంచినీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని,పై విషయాలను అధికారులు గమనించి తగిన చర్యలు తీసుకొని ఇసుకడంపింగ్ యార్డ్ ను మార్చవలసిందిగా కోరుచున్నట్లు గ్రామస్తులు తెలియజేశారు.

# కేటీఆర్ ఇంటిపై దాడి చేయించడం దుర్మార్గమైన చర్య...

**-బిఆర్ఎస్ పార్టీ చెన్నారావుపేట యూత్ అధ్యక్షులు మూడు రమేష్ నాయక్....**



**తరంగాలు / చెన్నారావుపేట :**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంటి పై సోదాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో దౌర్జన్యంగా దాడి చేయించడం దుర్మార్గమైన చర్య అని,కెటిఆర్ ఇంటి పై దౌర్జన్యంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని బిఆర్ఎస్ పార్టీ చెన్నారావుపేట యూత్ అధ్యక్షులు మూడు రమేష్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కేటీఆర్ పై దాడులు చేయిస్తూ,రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేక డైవర్ట్ పాలిటిక్స్ కు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని మండిపడ్డారు.కారణం వారెంట్ లేకుండా సోదలు ఎలా చేస్తారని,ప్రతిపక్ష పార్టీ నేతల ఇంటిపై పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించడం కుట్రపూరిత చర్య అని అన్నారు.ఎక్కడో ఏదో జరిగితే అది కేటీఆర్ కు ఏం సంబంధం అని ప్రశ్నించారు. రేవంత్ సోదరులపై చాలా ఆరోపణలు వస్తున్నాయి రేవంత్ సోదరులపై ఇండ్లపై పోలీసులు ఇలాచేసే ధైర్యం ఉందా అని అన్నారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడే మీరు ఈ విధంగా ప్రవర్తించడం వ్యవస్థకు మంచిది కాదు అని అన్నారు.కాంగ్రెస్,బిజెపి కలిసి ఆడుతున్న నాటకం ఇది, పైనుండి మోడీ,ఆదానీలే రేవంత్ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాయన్నారు.

## వైఎస్సార్ జిల్లా పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ పర్యటన



**తరంగాలు /ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
పులివెందుల నియోజకవర్గం వేంపల్లిలో వైఎస్సార్‌సీపీ నేత రుద్ర భాస్కర్ రెడ్డి నివాసానికి వెళ్ళి ఇటీవల వివాహం జరిగిన ఆయన కుమారుడు భరతసింహారెడ్డి, వధువు సుశాంతికలకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన వైయస్ జగన్ అనంతరం మాజీ జెడ్పీటీసీ షేక్ షబ్బీర్ వలి నూతన గృహానికి చేరుకుని కుటుంబ సభ్యుల యోగక్షేమాలు తెలుసుకున్న వైయస్ జగన్

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**-నల్లబెల్లిలో మెడికల్ షాపులను తనిఖీ చేసిన**
**-జిల్లా ఔషధ నియంత్రణ అధికారి ఎం అరవింద్**

**తరంగాలు /నల్లబెల్లి:**
నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఔషధ నియంత్రణ అధికారి ఎం అరవింద్ అన్నారు.మంగళవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని మెడికల్ షాపులను ఔషధ నియంత్రణ బృందం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. మెడికల్ షాపు నిర్వాహకులు నిబంధనలను అతిక్రమిస్తే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని వరంగల్ జిల్లా ఔషధ నియంత్రణ అధికారి ఎం అరవిందు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఔషధ నియంత్రణ అధికారి అరవింద్ మాట్లాడుతూ మెడికల్ షాప్




నిర్వాహణలో అర్హత గల వైద్యులు రాసిన మందుల చీటీని బట్టి మందులు విక్రయించాలన్నారు. అదేవిధంగా తప్పనిసరిగా మందులు కొనుగోలు చేసిన వారికి రసీదు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. మందుల షాపు నిర్వాహకులు స్వచ్ఛందంగా మందులు విక్రయించకూడదని పేర్కొన్నారు. అధికంగా స్టెరాయిడ్ మందులు విక్రయించరాదని ఆయన తెలిపారు అర్హత కలిగిన వైద్యులు రాసిన షుగర్, బిపి కి సంబంధించిన మందుల చీటీలోని ఔషధాలు నెలనెలా కొనుగోలు చేసే వారికి సంబంధించిన వివరాలను నోటుబుక్కులో తేదీలవారీగా నమోదు చేయాలని ఆయన షాపు యజమానులకు అవగాహన కల్పించారు. నిబంధనలను అతిక్రమిస్తే ఎంతటి వారైనా శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. వీరి వెంట భూపాలపల్లి, జనగామ, హనుమకొండ జిల్లాల ఔషధ నియంత్రణ అధికారులు బాలకృష్ణ, పావని, కిరణ్ కుమార్ లు బృందం గా ఏర్పడి మండల కేంద్రంలోని మెడికల్ షాపులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

# మెడికవర్ హాస్పిటల్ లో నూతన బ్రెయిన్ స్ట్రోక్ ఐ సి యు

**-ప్రారంభించిన వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
వరల్డ్ బ్రెయిన్ స్ట్రోక్ డే సందర్భంగా హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్ లో వెంటిలేటర్ తో కూడిన నూతన బ్రెయిన్ స్ట్రోక్ ఐ సి యు అంబులెన్సు సేవలను ప్రారంభించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జెండా ఊపి అంబులెన్స్ సేవలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...మెడికవర్ హాస్పిటల్ లో అత్యాధునిక సాంకేతికతో బ్రెయిన్ స్ట్రోక్ ఐ సి యు అంబులెన్స్ సేవలు అందించడం పట్ల యాజమాన్యాన్ని అభినందించారు.పక్షవాతం (బ్రెయిన్ స్ట్రోక్) అనేది మనిషిని తెలియకుండానే కుంగదీసే





ప్రమాదకరమైన వ్యాధి అని అప్పటి వరకు ఆరోగ్యంగా కనిపించే వ్యక్తిని అకస్మాత్తుగా వికలాంగ స్థితికి మార్చటమే కాక కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.మహిళల కంటే పురుషుల్లో పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మద్యం తాగడం,పొగతాగడం వంటి చెడు అలవాట్లు దీర్ఘకాలిక వ్యాధులు,మధుమేహం,అధిక రక్తపోటు, స్థూలకాయం వంటి సమస్యల వల్ల పక్షవాతం వచ్చే అవకాశం ఉంది. కాబట్టి వయసు పెరిగే కొద్దీ తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా బ్రెయిన్ స్ట్రోక్ పట్ల అందరిలో మరింత అవగహన రావడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు పల్లకొండ సతీష్,మెడికవర్ వైద్యులు డా.ఓం ప్రకాష్,డా. సంజయ్,డా. తెలుగు రామకృష్ణ, డా. ప్రియాంక,డా. ప్రదీప్,డా. లక్ష్మి దీపక్,డా. నవీశ్వర్, డా నమ్రత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంటలో మిషనరీ బాప్టిస్ట్ చర్చి ప్రారంభ వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :**
పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంటలో నూతనంగా నిర్మించిన మిషనరీ బాప్టిస్ట్ చర్చ్ ను మంగళవారం ప్రారంభించారు.ఎర్రగుంట గ్రామ ప్రజలు,అమెరికా సంస్థల సహకారంతో నిర్మించిన చర్చ్ ప్రారంభ వేడుకల్లో డీసీఎంఎస్ చైర్మన్,రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కుల మతాలకన్నా మానవత్వం మిన్న అన్నారు.ప్రతి ఒక్కరూ సాటి మనిషికి సహాయపడాలని కొత్వాల అన్నారు.చర్చ్ ఫాదర్ జి. క్రిష్టఫర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమెరికా సంస్థ ఎయింట్స్ గాడ్ గుడ్ మినిస్ట్రీస్ సంస్థకు చెందిన పాస్ డాని టెన్సనీర్ ప్రముఖ ఉపన్యాసకులుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా నూతన చర్చ్ నిర్వాహకులు కొత్వాల శ్రీనివాసరావు ను శాలువా బొకే లతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎన్,నరసింహారావు, ఎస్.కమలాకర్, బి.శ్యాం,ఎస్,ఎర్రయ్య, డి. మాణిక్యరావు,కె. సీతారాములు, కాంగ్రెస్ నాయకులు సాధం రామ కృష్ణ, వై. వెంకటేశ్వర్లు,చింతా నాగరాజు,మాలోత్ కోఠి నాయక్,వాసుమల్ల సుందర్ రావు,రాములు నాయక్,చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# విద్య,వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**-పిల్లలు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలి**
**-తిరుమలాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా బాలికలకు సైకిళ్లను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్యానికి పెద్ద పీట వేస్తుందని,ఆర్థిక ఇబ్బందులు ఉన్న విద్య, వైద్యంలో మౌలిక వసతుల కల్పన,అభివృద్ధి కి చర్యలు చేపడుతుందని రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్,సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి, తిరుమలాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8,9,10వ తరగతి బాలికలకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కష్టపడితే ఫలితం ఉంటుందని,కష్టం ద్వారా వచ్చిన ఫలితమే నిలబడుతుందని, ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు,బాధలు పడి,పిల్లల భవిష్యత్ గురించి ఆలోచిస్తారని, పిల్లలు, తమ తల్లిదండ్రులు వారేదైతే కావాలని కోరుతారో,వారి ఆశలను నెరవేర్చాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని అన్నారు.ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు మారాలని,ప్రభుత్వం 637 కోట్లు ఖర్చు చేసి,పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన చేసినట్లు తెలిపారు.ప్రయివేటు లో చదివితే మంచి డాక్టర్లు, ఇంజనీర్లు అవుతారని అనుకోవద్దని,ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థానాల్లో ఉన్నవారిని






ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి తెలిపారు.విద్య లేనిది మనుగడ లేదని భావించిన ప్రభుత్వం,పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉండకూడదని,10 వేల మందిని ఉపాధ్యాయులుగా నియామకం చేసిందన్నారు.ప్రతి విద్యార్థితో ప్రతిభ దాగి ఉంటుందని,విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీయుటకు స్కిల్ యూనివర్సిటీ ల ఏర్పాటు చేస్తుందన్నారు.ఫోర్త్ సిటీలో ఇటీవలే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం చేసుకున్నట్లు, ఇందుకై బ్రహ్మాండమైన భవన నిర్మాణం చేసుకొనున్నట్లు తెలిపారు.మహేంద్రా ని చైర్మన్ గా నియమించుకొని, మధిర, హుజురాబాద్, ఆదిలాబాద్ లలో బ్రాంచులు ఏర్పాటు చేసుకుంటున్నట్లు, రాబోయే రోజుల్లో పాలేరు లో బ్రాంచి ఏర్పాటు అవుతుందని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా,మీరే పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థితికి రావాలన్నారు.నియోజకవర్గం లోని 4 మండలాల్లో హైస్కూలు కు 2 లక్షల చొప్పున 8 లక్షలు సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు మంత్రి మంజూరు చేశారు.కొద్ది రోజుల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్ లు ఏర్పాటుచేస్తామని మంత్రి అన్నారు.

నియోజకవర్గంలో 8,9,10,ఇంటర్ చదివే బాలికలకు పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిళ్లను అందజేస్తున్నట్లు అన్నారు.ఇది ప్రతి సంవత్సరం జరిగే ప్రక్రియ అని, ఈ సంవత్సరం 4వ తరగతి చదివే బాలిక 8వ తరగతికి రాగానే సైకిల్ అందజేస్తామని అన్నారు. భవిష్యత్తులో బాలురకు ఏం చేయాలో ఆలోచించనున్నట్లు మంత్రి తెలిపారు .ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు పెంచే బాధ్యత టీచింగ్, నాన్ టీచింగ్ అధికారులు, సిబ్బందిదని,ప్రతి హైస్కూల్ లో 200 మందికి మించి విద్యార్థుల నమోదు తప్పనిసరి ఉండాలని,ఆ దిశగా ఇప్పటినుండే ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు.మంచి ఫ్యాకల్టీ, మెరుగైన బోధనతో సేవలందించి,విద్యార్థుల తల్లిదండ్రుల్లో నమ్మకం కల్పించాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖరశర్మ, ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయకుమారి, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించడమే నా లక్ష్యం



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యగత టిడిపి హయాంలో నందిగామ ను అభివృద్ధి పథంలో నడిపించామని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. మంగళవారం నాడు స్థానిక బాబు జగజీవన్ రావు భవనము నందు నందిగామ పురపాలక కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నందిగామ మున్సిపాలిటీ అభివృద్ధి నా లక్ష్యమని పేర్కొన్నారు. దానికి కావలసిన విధంగా మౌలిక వసతులు సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఇంటింటికి కులాయి వంటి పనులను గత ఐదేళ్ల వైసీపీ నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కౌన్సిలర్లు అధికారుల అందరి సహకారంతో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయాలన్నారు. రెండు దశాబ్దాలు కాలంలో ఎన్నడూ చూడని అకాల వర్షాలు వరదల వలన నియోజకవర్గం అతలాకుతలమైందని అన్నారు. ఆ సమయంలో అధికారులు సమయస్ఫూర్తితో పని చేశారని అభినందించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేసిందని అన్ని పనులు కార్యరూపం దాలుస్తున్నాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో చిరు వ్యాపారులపై కొరడా ఝులిపించిన ఆసీలను రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.జలజీవన్ మిషన్ ద్వారా తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసేది దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నందిగామ పట్టణంలో పూర్తిగా అన్ని రోడ్లను సిసి రోడ్లుగా నిర్మాణం చేయటమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# విజయవాడ మధిర నుండి నెమలి మీదుగా ఖమ్మం కు బస్సు

**తరంగాలు /ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
విజయవాడ నుండి నెమలి కు బస్సు... విజయవాడ లో ఉ. 06:00 గం. లకు బయలుదేరి మధిర మీదుగా మధిర లో ఉదయం 8-00 గం.లకు బయలుదేరి, పెనుగొలను,ఊటుకూరు మీదుగా నెమలి కు ఉ.9:00గం.కు చేరుకొని గరికపాడు, స్థానాల లక్ష్మీపురం,వైరా మీదుగా ఖమ్మం కు ఉ.10:00 గం. లకు చేరుకుంటుంది...తిరుగు




ప్రయాణంలో 10:15 గంటలకి ఖమ్మం లో బయలుదేరి, అదే రూట్ లో నెమలి కి ఉ. 11:15 గం.లకు చేరుకుంటుంది. తదుపరి ఊటుకూరు మీదుగా , మ.12:15 గంటలుకు మధిర చేరుకుంటుంది. ఈ నూతన బస్సు సర్వీసును ఆ ప్రాంత ప్రజలు వినియోగించుకోవలసినదిగా మధిర డిపో మేనేజర్ D.శంకర్ రావు తెలియజేసినారు.